ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 47 | శనివారం 15 నవంబర్ 2025 | పేజీలు - 12 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

# కాంగ్రెస్ జయభేరి

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి...
భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు...
రెండోస్థానంలో నిలిచిన మాగంటి సునీత...
డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి...



**హైదరాబాద్, నవంబర్ 14 :**
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ (మిగతా 2లో)

# శిక్షణ ఇవ్వండి

## జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్

**విశాఖపట్నం, నవంబర్ 14 :**
ఆంధ్రప్రదేశ్ యువత కోసం పర్యావరణ, ఆరోగ్య సంరక్షణ, సస్టెయినబుల్ టూరిజం రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ జిలాయ్ సాకి, జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రస్తుతం జేమ్స్ కుక్ యూనివర్సిటీ సింగపూర్ క్యాంపస్ ఆగ్నేసియా భారతీయ విద్యార్థులకు (మిగతా 2లో)

# గేట్‌వే ఆంధ్ర




**విశాఖపట్నం, నవంబర్ 14 :**
దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ (మిగతా 2లో)

దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్..
పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం...
పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు....

2047లోగా నంబర్ వన్ ఎకానమీ దిశగా భారత్...
17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు....
వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్...
విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం.....

## గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం

అమరావతిని, విశాఖను పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు
ఏపీకి వచ్చే పెట్టుబడులకు త్వరితంగా అనుమతులు
సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్





**విశాఖపట్నం, నవంబర్ 14 :**
దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం తయారవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. అమరావతి నిర్మాణం, విశాఖ అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని ఉద్ఘాటించారు. ఏపీకి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని (మిగతా 2లో)

# రిలయన్స్ రెడీ

## పెట్టుబడులకు రిలయన్స్ గ్రీన్ సిగ్నల్

డేటాసెంటర్, సోలార్ పవర్, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు
చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ అంగీకారం

**విశాఖపట్నం, నవంబర్ 14 :**
రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఎఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ ప్రకటించింది. సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు(వరుస సమావేశాలు నిర్వహించారు. రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్‌ఐఎల్ సౌత్ ఇండియా మెంటార్ మాధవరావుతో సీఎం భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. ఏపీపై నమ్మకం ఉంచి.. భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. 1ఉచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు కూడా రిలయన్స్ ముందుకు



వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన ప్రాసెసర్‌లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ-డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. జామ్ నగర్, (మిగతా 2లో)

# పాపం పీకే.. అడ్రస్ గల్లంతు

- వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం..
- ఖాతాకూడా తెరవని జన్ సురాజ్ పార్టీ...
- బిహార్‌లో పీకే వ్యూహం ఫెయిల్..
- 243 లో150 స్థానాల్లో గెలుపు ఖాయమన్నారు...
- ఒక్క స్థానంలోనూ గెలుపు లేదు...



**పాట్నా, నవంబర్ 14 :**
పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్ తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. (మిగతా 2లో)

చెదరని లాలూ ప్రసాద్ నేతృత్వంలోని రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ ఓటు బ్యాంకు 2లో



## పరకామణి కేసు విచారణ జరుగుతుండగా

# అనూహ్య ఘటన

టిటిడి మాజీ ఏవీఎస్వో సతీశ్‌కుమార్ అనుమానాస్పద స్థితి



**తాడిపత్రి, నవంబర్ 14 :**
తిరుమలలో పరకామణికి సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తితిదే మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా పడి ఉన్నారు. పరకామణి కేసులో విదేశీ డాలర్లను దొంగతనం చేసిన రవికుమార్‌పై అప్పట్లో ఏవీఎస్వో సతీశ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా అప్పట్లో రాజకీయ నాయకులు, తితిదే ఉన్నతాధికారులు, పోలీసుల ఒత్తిడితో ఆ కేసును న్యాయస్థానంలో సతీశ్ కుమార్ రాజీ (మిగతా 2లో)

## అభివృద్ధి, సంక్షేమంలో రోల్ మోడల్

హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు
మోడీ నేతృత్వంలో అగ్రశాభివృద్ధి భారత్ దూసుకుదు
విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విశాఖపట్నం, నవంబర్ 14 :**
అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారురు. ఉమ్మడి ఆంధ్ర్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు (మిగతా 2లో)

# బీహార్ లో ఎన్డీఏ సునామి



- 202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి...
- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్ బంధన్..
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ...
- బీజెపి నేతల ఊహలకూ అందని ఫలితాలు..
- మూడింట.. రెండొంతుల మెజార్టీతో ప్రభుత్వ ఏర్పాటు..
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ..

**న్యూ ఢిల్లీ, నవంబర్ 14 :**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ (మిగతా 2లో)

# పాపం..పీకే అడ్రస్ గల్లంతు

(మొదటి పేజీ (తరువాయి))

జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలను పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా దక్కలేదు. కనీసం ప్రశాంత్ కిశోర్‌కూడా గెలవలేదు. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. ఇక శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలవాలన్నది తమ టా÷÷గ్గ÷ట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవసం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తాను నిర్ణయం తీసుకున్నట్లు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.

# గేట్ వే ఆంధ్ర



(మొదటి పేజీ (తరువాయి))

భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వర్ణాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేథోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ ఉంది. పెట్టుబడుదారుల లక్ష్యంగా ఏపీ మారుతోంది. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు నమ్మారు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వమే గెలుస్తుంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మనదేశం నెంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు చేపట్టాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వర్ణాంధ్ర దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. వనరులు సమర్థంగా వాడుకుంటే ఏపీ అభివృద్ధికి ఆకాశమే హద్దు. మరో రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలు వస్తాయి. ఏపీ అభివృద్ధిలో పర్యాటక రంగానిది కీలకపాత్ర. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది మా లక్ష్యం. ఏపీకి పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు రావాలనేదే మా లక్ష్యం. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో రోల్ మోడల్



(మొదటి పేజీ (తరువాయి))

హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ జయభేరి

(మొదటి పేజీ (తరువాయి))

యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది.వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సతీష్‌కుమార్ అనుమానస్పద మృతి

(మొదటి పేజీ (తరువాయి))



చేసుకున్న సతీశ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. సతీశ్‌కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం కర్నూలు జిల్లా పత్తికొండ. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సతీశ్ పట్టుకున్నారు. 2023 ఏప్రిల్‌లో రవిపై సతీశ్ ఫిర్యాదు చేశారు. 2023 మే 30న రవికుమార్‌పై విజిలెన్స్ అధికారులు ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కేసు నుంచి తప్పిస్తే తన ఆస్తులు తితిదేకి ఇస్తానని రవికుమార్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనతో అతడి ఆస్తులపై వైకాపా నేతలు కన్నేశారు. ఈ క్రమంలో రవికి చెందిన కొన్ని ఆస్తులు విరాళంగా తీసుకుంటున్నట్లు తితిదే బోర్డు తీర్మానించింది. 2023 సెప్టెంబర్ 9న లోక్‌అదాలత్‌లో కేసును వైకాపా నేతలు రాజీ చేయించారు. కూటమి సర్కారు వచ్చాక పరకామణి వ్యవహారం మళ్లీ వెలుగులోకి వచ్చింది. 2024 సెప్టెంబర్ నుంచి రవికుమార్ కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. మరోవైపు పరకామణి కేసును మళ్లీ విచారించాలని హైకోర్టు ఇటీవల సీఐడీని ఆదేశించింది. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి పరకామణిలో దొంగతనం చేస్తుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్ ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపుతోంది.సతీష్ మృతిపై టీడీపీ సీనియర్ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంచలన కామెంట్స్ చేశారు. పరకామణిలో దొంగతనం జరుగుతుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్‌ను హత్య చేశారని ఆయన ఆరోపించారు. 'తాడిపత్రి వద్ద సతీష్ విగతజీవిగా పడి ఉన్నాడు. అత్యంత దారుణంగా సతీష్ కుమార్ హత్య గావింపపడ్డాడు. ఈ పరకామణి చోరీ అంశంలో వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. వారు చైర్మన్‌లుగా ఉన్న సమయంలో చోరీ, రాజీ జరిగింది. సుబ్బారెడ్డి హయాంలో టీటీడీలో ప్రత్యేకంగా రవికుమార్‌ను రక్షించేందుకు తీర్మానం చేశారు. ఆగష్టు 2023లో కరుణాకర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న నెల రోజులకే సెప్టెంబరులో లోక్ అదాలత్‌లో రాజీ కుదిర్చారు. రవికుమార్, సతీష్ కుమార్‌లు ఇద్దరూ సంతకాలు చేశారు' అని పట్టాభి ఆరోపించారు.

# బీహార్‌లో ఎన్డీఏ సునామి

(మొదటి పేజీ (తరువాయి))

అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఎన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



# రిలయన్స్ రెడీ

(మొదటి పేజీ (తరువాయి))

ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో రిలయన్స్ డేటా సెంటర్ ఒకటిగా రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఈ డేటా సెంటర్ కోసం సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి ఆ సంస్థ ముందుకు వచ్చింది. రిలయన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# శిక్షణ ఇవ్వండి.. లోకేష్

(మొదటి పేజీ (తరువాయి))

సేవలందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల సముద్రతీరం ఉంది. ఫిషింగ్, ఆక్వాకల్చర్, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ నిర్వహణపై మారిటైమ్, తీర ప్రాంత పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ట్రోపికల్ వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ, పాండమిక్ ప్రిపేర్డ్ నెస్‌పై ఏపీ వర్సిటీలతో కలసి ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి. ఆంధప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా టెక్నాలజీ, పాలసీ రిసెర్చ్‌కి సహకారం అందించండి. వ్యవసాయ, పట్టణ నీటి అవసరాలకు జలవనరుల నిర్వహణలో నైపుణ్యం కోసం ఏపీతో కలిసి ట్రోఫికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ఏర్పాటు చేయాలి' అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇకపోతే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఏపీ పెవిలియన్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పెవిలియన్ మొత్తం కలియ తిరిగి అందులో ఏర్పాటు చేసిన వివిధ సాఫ్ట్ వేర్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్స్‌ను పరిశీలించారు. నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి లోకేశ్ వెంట కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు ఉన్నారు.

# గ్రోత్ కారిడార్‌గా విశాఖ

(మొదటి పేజీ (తరువాయి))

స్పష్టం చేశారు. ఏపీలో, కేంద్రంలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్లు ఉన్నాయని నొక్కిచెప్పారు. ఆంధప్రదేశ్‌లో పెట్టుబడులు పెడితే వాటిని ప్రభుత్వ పెట్టుబడులుగా భావించి వారందరికీ అండగా నిలుస్తున్నామని మాటిచ్చారు. 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆంధప్రదేశ్ అభివృద్ధి చెందడానికి కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ సహకరిస్తున్నారని మంత్రి నారా లోకేష్, పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారతదేశం, ఆంధ్ ప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏడు ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. కొత్తగా మరో ఏడు ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని వివరించారు. ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఏపీకి తీసుకువస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# ఏపీలో పరిశ్రమల పండుగ

**విశాఖపట్నం, నవంబర్ 14 :**

ఏపీలో పరిశ్రమల పండగ జరుగుతోందని మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు అంటేనే నమ్మకం, అభివృద్ధి అని ఉద్ఘాటించారు. సీఎం, మంత్రి లోకేష్ కృషి కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. గత జగన్ ప్రభుత్వంలో వైసీపీ నేతల బెదిరింపుల కారణంగా ఎన్నో పరిశ్రమలు ఏపీని విడిచి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మళ్లీ అన్ని పరిశ్రమలు వస్తున్నాయని నొక్కిచెప్పారు. రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుపై నమ్మకతోనే పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని వివరించారు. మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వమే ఏపీలో అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేది చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్, కూటమి నేతలేనని మంత్రి సవిత పేర్కొన్నారు. విదేశాల నుంచి వస్తున్న ప్రతినిధులకు రవాణాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి సీఐఐ సమ్మిట్ వరకు జాగ్రత్తగా విదేశీ ప్రతినిధులను తీసుకువస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబుకు ఉన్న బ్రాండ్‌కు మంత్రి నారా లోకేష్ శక్తి తోడవడంతో పెట్టుబడిదారులు ఏపీ వైపు చూస్తున్నారని ఉద్ఘాటించారు. ఏపీ అన్ని రాష్ట్రాల కంటే పెట్టుబడులకు సురక్షితమైన ప్రదేశమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# చెదరని ఓటుబ్యాంక్



**పాట్నా, నవంబర్ 14 :**

బిహార్‌లో లాలూ ప్రసాద్ నేతృత్వంలోని రాష్ట్రీయ జనతాదళ్ కొన్నేళ్లుగా అధికారానికి దూరమైనప్పటికీ.. తన ఓటు బ్యాంకును మాత్రం పదిలపర్చుకుంటూ వస్తోంది. స్థిర ఓటు బ్యాంకును కొనసాగిస్తోంది. 2005 నుంచి ఇప్పటివరకు చూస్తే ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో 18 నుంచి 23శాతం ఓట్లు పొందుతోంది. ఈ ఎన్నికల్లోనూ 22.8శాతం ఓట్లు సాధించింది. భారీగా సీట్లు కోల్పోయినప్పటికీ.. ప్రత్యర్థుల కంటే ఈ పార్టీకే ఓట్లు ఎక్కువగా రావడం గమనార్హం. జేడీయూకు 18.9శాతం, భాజపాకు 20.6శాతం, కాంగ్రెస్‌కు 8.7శాతం ఓట్లు వచ్చాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ స్థిరమైన ఓట్ల శాతం పొందినప్పటికీ.. సీట్లు మాత్రం భారీగా కోల్పోయింది. 2005లో ఆర్జేడీ 75 స్థానాల్లో గెలుపొందగా.. 23.4శాతం ఓట్లు పొందింది. 2010లో కేవలం 22 స్థానాల్లో విజయం సాధించింది. 2015లో 80, 2020 ఎన్నికల్లో 75 స్థానాల్లో విజయం సాధించగా ఈ సారి 26 స్థానాలకే పరిమితమైంది. 2010 తర్వాత ఈ స్థాయిలో సీట్లు కోల్పోవడం ఇదే తొలిసారి. ఇక్కడ కాంగ్రెస్ పరిస్థితి కూడా ఈసారి మరింత దిగజారింది. 2015 (27), 2020 (19)లలో కాస్త మెరుగైన ఫలితాలు సాధించిన కాంగ్రెస్ ఈసారి కేవలం ఆరు స్థానాలతోనే సరిపెట్టుకుంది. 2010లో ఈ పార్టీ కేవలం నాలుగు చోట్ల గెలుపొందింది. ఈసారి 8.7శాతం ఓట్లతో ఓటు బ్యాంకును కాపాడుకునే ప్రయత్నం చేసింది. మొత్తంగా రెండు పార్టీలకు దాదాపు 2010 నాటి ఫలితాలే రిపీట్ అయినట్లు స్పష్టంగా తెలుస్తోంది.

# నెహ్రూ సేవలు అమోఘం

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి.. ఘనంగా బాలల దినోత్సవం ..

పామిడి, నవంబర్ 14:
ప్రధానమంత్రిగా జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు అమోఘం అని శ్రీ చైతన్య పాఠశాల పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి కొనియాడారు. మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ నెహ్రూను పిల్లలంతా చాచా అని సంభోదిస్తారని తెలియజేస్తూ నేటి బాలలే రేపటి భవితకు ఆధారమని విద్యార్థులంతా ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యను క్రమశిక్షణతో ఆలకిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, చిన్నారుల మధ్య రమణారెడ్డి కేక్ కట్ చేశారు. చిన్నారుల వేషాధారణలు, విద్యార్థినీ విద్యార్థులు ఆలపించిన గేయాలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


చిన్నారుల మధ్య కేక్ కట్ చేస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి

# కుష్టువ్యాధి నిర్మూలన పోస్టర్ విడుదల

## డిపిఎమ్ఓ రామచంద్ర..

యాడికి, నవంబర్ 14 :
ఎల్లనూరు పరిధిలోని తిమ్మంపల్లి ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం డాక్టర్ కీర్తన. డాక్టర్ నాగశ్రీ. డిపిఎమ్ఓ రామచంద్ర ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు సి హెచ్ఓలకు కుష్టువ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టి వ్యాధి నిర్మూలనపై సిబ్బంది ఇంటింటికి వెళ్లి పరీక్షించాలని డిపిఎమ్ఓ రామచంద్ర అన్నారు. జీరో కుష్టువ్యాధి కేసులు తీసికొని రావడం, జీరో వికలాంగత్వం, తీసికొని రావడం, లెప్రసీ కేసుల మీద వివక్ష చూపకుండా ఉండాలన్నారు. చర్మంపై రాగి రంగు మచ్చలు ఉండడం, ముఖం పాలి పోయి ఉండడం, స్వర్శ లేకుండా ఉండడం, వంటి లక్షణాలు ఉంటే పిహెచ్‌సికి తరలించాలన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన పోస్టర్ విడుదల చేశారు ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ , ఎంపి హెచ్ ఈ ఓ. ఎంపీహెచ్ఎస్ రాము , సి హెచ్ ఓ లు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


కుష్టువ్యాధి నిర్మూలనపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డీపీఎంఓ రామచంద్ర


పోస్టర్లు విడుదల చేస్తున్న డిపిఎమ్ఓ రామచంద్ర

# టిడిపి నూతన కన్వీనర్ ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి వెళ్లిన మండల శ్రేణులు

కనేకల్ నవంబర్ 14 :
కనేకల్ నూతన టిడిపి మండల కన్వీనర్ గా ఎర్రగుంట వన్నారెడ్డి ని టిడిపి పార్టీ నియమించడంతో ప్రమాణ స్వీకారానికి మండల టిడిపి శ్రేణులు భారీగా శుక్రవారం రాయదుర్గం కి తరలి వెళ్లారు. ద్విచక్ర వాహనాలతో భారీ సంఖ్యలో టిడిపి శ్రేణులు కనేకల్ క్రాస్ కూడలికి చేరుకొని అక్కడి నుంచి వేలాదిమందిగా రాయదుర్గం కి తరలి వెళ్లారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సమక్షంలో రాయదుర్గం మద్దనేశ్వర స్వామి దేవస్థానంలో కనేకల్ మండల టిడిపి కన్వీనర్ గా వన్నా రెడ్డి నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగంపరచుకొని ప్రజల్లో నిత్యం ఉంటూ అందరి సమస్యలు తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసంగం డైరెక్టర్ ఆనంద్ రాజ్ లాలప్ప బసవరాజు, చాంద్ బాషా బిటి రమేష్ శరభన్న గౌడ్ అశోక్ తదితరులు వెళ్లారు.


మండల కన్వీనర్ ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి వెళ్తున్న టిడిపి నాయకులు
నూతన టిడిపి కనేకల్ కన్వీనర్‌ను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి అభిమానులు

# తెలుగు భాష గొప్పతనంపై అవగాహన

తాడిపత్రి, నవంబర్ 14:
పుట్లూరు రోడ్డులోని జేసిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో బాలల దినోత్సవం పునస్కరించుకొని శుక్రవారం తెలుగు బాష గొప్పతనం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సౌభాగ్య సింధూ ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి విశిష్ట అతిధిగా జనప్రియ కవి ఏలూరు ఎంగన్న, ముఖ్య అతిథిగా జూటూరు తులసీ దాస్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు వ్రాసిన పద్యాలు, రచనల ద్వారా తెలుగు సాహిత్య కృషిని వివరణాత్మకంగా విద్యార్థులకు వివరించి మన తెలుగు బాష గొప్పతనము గురించి కవులిద్దరు ఉపన్యాసము చేసి విద్యార్థులను ఆకట్టుకొన్నారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్య సింధూ ట్రస్ట్ అద్యక్షుడు తంగుటూరు చంద్రశేఖర్, వ్యవస్థాపకులు పి వి రవీంద్ర, కమిటీ సభ్యులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి, చైతన్య రామ సుబ్బారెడ్డి, కుమార్, ఆది రెడ్డి, హనుమంతు రెడ్డి, తెలుగు లెక్చరర్ రమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం


చింతలాయిపల్లి కొత్త వెంకటరమణ కొత్త రాయుడు స్వామి ఆలయంలో వన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

# శ్రీ కొత్త రాయుడు స్వామి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

## వనభోజనాలు..


గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

యాడికి, నవంబర్ 14 :
యాడికి మండలం చింతలాయిపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటరమణ కొత్త రాయుడు స్వామి ఆలయంలో కార్తీకమాసం మూడవ శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక వనభోజనా కార్యక్రమాన్ని యాడికి ఆదిత్య గ్రూప్ గంగవరం ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకము గోపూజ లక్షదీపాల భక్తి పాటలతో భజన కార్యక్రమం మొదలైన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం వనభోజనాలు ఏర్పాటు చేశారు మహిళలకు ఆటవిడుపుగా కొన్ని రకాల ఆటల పోటీలు భక్తి పాటలు నిర్వహించడం జరిగింది ఇందులో ప్రతిభ కనబడచిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం పండితుడు హరి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు అలాగే కొత్త రాయుడు స్వామి గుడి వద్ద ధ్వజస్తంభము శిధిల మైనందున ఆ కార్యక్రమానికి దాదాపుగా 7 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని గుడి పెద్దలు స్వామి వారి భక్తులు మీటింగ్ ఏర్పాటు చేసి తెలియజేయడం జరిగింది అలాగే గుడి దగ్గరే ఉంటూ స్వామివారికి సేవ చేసుకునే పనివారికి సన్మానించి వారికి ఆర్థిక సహకారం అందించి వస్త్రాలు పంపిణీ చేశారు.


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.


చింతలాయపల్లి కొత్త రాయుడు స్వామి ఆలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం. మహిళలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్న దృశ్యం.
వనభోజన కార్యక్రమానికి వచ్చిన ఆదిత్య గ్రూప్ భక్తులు

## బీసీ కార్పొరేషన్ ఈడిని కలిసిన

# రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు


ఈడీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రామాంజనేయులు

తాడిపత్రి, నవంబర్ 14:
అనంతపూర్ జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా నియమించబడ్డ ఆపీలేట్ అధికారి రామ సుబ్బారెడ్డిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు మాట్లాడుతూ ఆదరణ 3.0 పథకం రజక సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రజక కుటుంబాలకు వృత్తిపరమైన పరికరాలను ఆదరణ పథకం ద్వారా అందజేసి ఈ పథకం లబ్ధి చేకూరాలని కోరారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమిష్టి అభివృద్ధితో ముందుకెళ్తుందని, అదేవిధంగా, అనేక చోట్ల దోభి ఘాట్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, నూతన ధోబీ ఘాట్ లు ఏర్పాటు చేసి, దోబీ ఘాట్స్ మరమ్మత్తుల కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తొందరగా విడుదల చేయాలని ఈడిని కోరమని తెలిపారు.

# విజన్ విద్యా సంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవం

యాడికి, నవంబర్ 14 :
భారత దేశ తొలి ప్రధాని "పండిట్ జవహర్లాల్ నెహ్రూ" జయంతి సందర్భంగా యాడికిలోని విజన్ విద్యా సంస్థల్లో శుక్రవారం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ స్ఫూర్తితో నెహ్రూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర్యం సాధించిన అనంతరం తొలి ప్రధానిగా నవభారత నిర్మాణంలో పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధిలో భారతదేశం వృద్ధి సాధించే విధంగా కృషి చేశారన్నారు. యుద్ధ సమయాల్లో చాకచక్యంగా వ్యవహరించారని,అలాగే "నేటి బాలలే రేపటి పౌరులు" అని ఆయన ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించే దిశ గా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. సేవా కార్యక్రమాల్లో తమ వంతు పాత్ర పోషించిన విద్యార్థులకు జ్ఞాపిక లను విజన్ కరస్పాండంట్ విశ్వనాధ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్


విజన్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం.

# ఘనంగా బాలల దినోత్సవం

తాడిపత్రి, నవంబర్ 14:
పట్టణంలోని సంజీవ్‌నగర్ రెండవ రోడ్డులో ఉన్న రోటరీ స్కూల్‌లో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పునస్కరించుకొని శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 29వ వార్డు కౌన్సిలర్ కోట సుశీలమ్మ, టీడీపీ వార్డ్ ఇంచార్జ్ కోట లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుయని, రేపటి తరాల భవిష్యత్తును తమ భుజాలపై మోస్తున్న చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు, నోటు పుస్తకాలు, బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ నిర్వహించడం చేశారు. ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, స్కూల్ యజమాన్యం పాల్గొన్నారు.


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

# మహిళ హత్య కేసులో ముగ్గురిపై కేసు

## ఉరవకొండ సిఐ మహానంది..

బెళుగుప్ప, నవంబర్ 14:
కట్టుకున్న భార్య శాంతిని భర్త ఆంజనేయులు కొడవలితో గురువారం సాయంత్రం అతి కిరాతకంగా నరికి చంపి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఉరవకొండ సిఐ మహానంది విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో యస్ఐ శివ, ట్రైనీ ఎస్సై మహేష్ తో కలసి హత్య కేసు పై మృతురాలు శాంతి తమ్ముడు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ మహానంది విలేకరులతో మాట్లాడుతూ బెళుగుప్పకు చెందిన శాంతికి గుంతకల్లుకు చెందిన లారీ డ్రైవర్ ఆంజనేయులుతో వివాహమైందన్నారు. బెళుగుప్పలోనే వీరి కుటుంబం కాపురం ఉందన్నారు. గత కొంతకాలంగా శాంతిని తమ కోర్కె తీర్చాలని అదే వీధిలో ఉన్న పాల తిప్పేస్వామి వెంటబడి వీధించే వాడని, పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు హెచ్చరించిన అతనిలో మార్పు రాలేదన్నారు. గురువారం ఇంట్లోకి దూరి తమ కోర్కె తీర్చాలని వెంట పడి, బలవంతం చేయడంతో కేకలు వేసిందన్నారు.. విని అక్కడికి వెళ్లగా ఇంట్లోనుంచి పారిపోయాడు. అది చూసిన అయన కొడుకు జయసింహా శాంతిపై దుర్భాషలాడాడన్నారు. అక్రమ సంబంధం అంటగడుతూ శాంతి భర్త డ్రైవర్ ఆంజనేయులకు ఫోన్ చేసి మీ భార్య ప్రవర్తన ఇలావుందని తన తండ్రితో అక్రమ సంబంధం కొనసాగిస్తోందని తెలిపి హత్య చేసేలా ప్రోత్సాహించాడన్నారు. దీంతో ఆంజనేయులు లారీని అక్కడే వదిలేసి బెళుగుప్పకు వచ్చి భార్యతో గొడవపడి క్షణికావేశంతో , చెప్పిన మాటలు విని కొడవలితో అతికిరాతకంగా నరికి చంపాడన్నారు. వేధించిన తిప్పేస్వామి, హత్యకు ప్రేరేపించి రెచ్చగొట్టిన జయసింహా, ఆంజనేయులు ముగ్గురిపై కేసునమోదు చేసినట్లు సీఐ మహానంది పేర్కొన్నారు.


వివరాలను వెల్లడిస్తున్న ఉరవకొండ సిఐ మహానంది, యస్ఐ శివ, ట్రైనీ యస్ఐ మహేష్

# విద్యార్థి దశనుండే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

## ఎంఈఓ జయానాయక్ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం..

పామిడి, నవంబర్ 14:
విద్యార్థి దశనుండే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ఎంఈఓ జయానాయక్ పిలుపునిచ్చారు. స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురష్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈఓ జయనాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పుస్తకాలను చదువుతూ విజ్ఞానాన్ని పొందాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈనెల 20వ తేది వరకూ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులంతా విద్యతోపాటు సమాజాన్ని చదువుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. పుస్తకాలను చదవటం అలవాటు చేసుకోవటం ద్వార విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చుని అందువల్ల ప్రతిఒక్కరూ గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఆనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి, టిసి ఉన్నత పాఠశాల హెచ్ఎం రాంకుమార్, పీఈటీ నవీన్, సురేష్, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈఓ జయానాయక్


గ్రంథాలయ వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎంఈఓ జయానాయక్

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**అగళి, నవంబర్ 14 :**
స్థానిక ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ ఎస్ ఏ రైటింగ్ కాంపిటీషన్ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.


బాలల దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

# నేడు గంటాపురానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి రాక

**బత్తలపల్లి, నవంబర్ 14:**
మండలంలోని గంటాపురం గ్రామానికి ఉదయం 9 గంటలకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విచ్చేయుచున్నారని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గంటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి నేటితో 41 రోజులు కావడంతో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

# బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి భారీ విజయం

**కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్..**

**అగళి, నవంబర్ 14:**
బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం పట్ల కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధికి రాజకీయాలకు పారదర్శక పరిపాలనకు దేశానికి ముందుకు నడిపించే సమర్థ నాయకత్వానికి తమ పూర్తి మద్దతు తెలియజేశారని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంపై అచంచల విశ్వాసంతో



బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి ఘన విజయాన్ని అందించడం, దేశ వ్యాప్తంగా ఆనందాన్ని నింపిందని చంద్రశేఖర్ సంతోషం వ్యక్తంచేశారు. ఈ విజయం భారతియ జనతా పార్టీ చేపట్టిన అభివృద్ధి అజెండాకు దేశాన్ని వికసిత భారతం వైపు నడిపించే మోడీ దూరదృష్టి నాయకత్వం తోనే ప్రజల నుండి భారీ మెజారిటీ వచ్చింది అని చంద్రశేఖర్ తెలిపారు. బీహార్ ప్రజలు నూతన ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు,దేశం దేశం అభివృద్ధి పరంగా ముందుకు సాగడానికి ఎన్టీఎ కూటమి భాగస్వామి ప్రభుత్వంలో మరింత బలంగా అడుగులు వేస్తుందని సగర్వంగా తెలియజేస్తు కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుతంత్రాలు ఎన్ని కుతంత్రాలు చేసినా వాటిని తిరస్కరిస్తూ ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలిపిన బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.


బాలల దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# శ్రీ ఉషోదయపాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**ధర్మవరం, నవంబర్ 14:**
ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలోని శ్రీ ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బాలల దినోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్ చాంద్ బాష మాట్లాడుతూ... నవంబర్ 14వ తేదీన పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ%శీ% కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. నేటి బాలులే రేపటి పౌరులని పేర్కొన్నారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చాంద్ భాషా, హెడమాస్టర్ పి. నాగ భూషణం, అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ముదిగుబ్బ ఎంపీపీ స్కూల్లో మాట్లాడుతున్న ఎంఈఓ. నాగలగుబ్బలో బాలల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## పండగలా ఆటపాటలు.. సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలల్లో సందడి.

**ముదిగుబ్బ, నవంబర్ 14:**
ముదిగుబ్బ మండల వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాలతో జరిగాయి. మండలంలోని ముదిగుబ్బ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, దొరిగల్లు, కొడవలపల్లి, మల్లేపల్లి, ఎనుములవారిపల్లి హైస్కూళ్ల తోపాటు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలన్నింటిలోనూ పిల్లల నవ్వులు, పాటలు, నృత్యాలతో ఆనంద కిలకిలాలు మోగాయి. చిన్నారుల కలలు, చిరునవ్వులు, అభిరుచులు, ప్రతిభలు వెలుగులోకి వచ్చే రోజు కావడంతో ఈ వేడుకలను పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా, ప్రేమతో సజీవంగా తీర్చిదిద్దారు. చాచా నెహ్రూ జ్ఞాపకార్థం ముదిగుబ్బ బాలికల పాఠశాలలో గులాబీ పువ్వు ఆకార ప్రదర్శన హైలైట్ గా నిలిచిందని ఎంఈఓ రమణప్ప పేర్కొన్నారు. ఈ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది. చాచా నెహ్రూకు ఇష్టమైన గులాబీ పువ్వును ప్రతిరూపంగా తయారు చేస్తూ, విద్యార్థినీలను ఆ ఆకారంలో కూర్చోబెట్టి అందమైన పుష్పరూప ప్రదర్శన ఏర్పాటు చేయడం విశేషం. విద్యార్థినిల సృజనాత్మకత, ఉపాధ్యాయుల కృషితో ఈ ప్రదర్శన పాఠశాల ఆవరణాన్ని మరింత అందంగా మార్చింది. దీనిని చూసిన తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు, స్థానికులు ప్రశంసలు కురిపించారు. పలు పాఠశాలల్లో చిన్నారుల కోసం క్రీడాపోటీలు, పాటల పోటీలు, నృత్యాలు, వ్యాఖ్యానాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు తమ ప్రతిభను బయట పెట్టుకునే మంచి వేదికగా ఈ కార్యక్రమాలు నిలిచాయి. తమ వయస్సుకు మించి




బి.కొట్టాల మండల పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

ఉన్న ధైర్యం, ఉత్సాహంతో పిల్లలు సెగ్మెంట్ వారీగా పోటీలు ఆడుతూ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆశ్చర్యపరిచారు. పోటీ విజేతలకు బహుమతులు ఉపాధ్యాయ బృందం అందజేయగా, అందరి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం ఆనందాన్ని రెట్టింపు చేసింది. కార్యక్రమాల్లో ఎంఈఓ రమణప్ప పాల్గొని చిన్నారులను అభినందించారు. పిల్లలలోని ప్రతిభను గుర్తించి పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, దొరిగల్లు హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, కొడవండ్లపల్లి ప్రధానోపాధ్యాయుడు రామానాయుడు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు నారపరెడ్డి, సైపుల్లా, షబ్బీర్, శ్రీనివాసులు, సూర్యనారాయణ చారి, నాగలక్ష్మి, గంగరాజు, శ్రీలక్ష్మి, భార్గవి, మురళినాయుడు తదితరులు ముదిగుబ్బ మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలను సమన్వయించి విజయవంతం చేశారు. పాఠశాలలతో పాటు మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో కూడా బాలల దినోత్సవం మరింత ఉత్సాహంగా జరిగింది. చిన్న చిన్న పిల్లలు రంగురంగుల దుస్తులు ధరించి పాటలు పాడుతూ, చిన్న చిన్న నృత్యాలు చేస్తూ అక్కడి వాతావరణాన్ని అల్లరిముద్దుల సందడితో నింపారు. అంగన్వాడీ టీచర్లు పిల్లల కోసం ప్రత్యేక ఆటపాటలను ఏర్పాటు చేసి బొమ్మలు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ముదిగుబ్బ మండలం అంతా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లల సందడితో కళకళలాడాయి. బాలల దినోత్సవం సందర్భంగా మండలవ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాలు పిల్లల కలలను ప్రోత్సహించేలా, వారి బాల్యాన్ని మరింత సంతోషభరితంగా మార్చేవిగా నిలిచాయి. చిన్నారుల ఆనందం చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందంతో మురిసిపోయారు. చిన్నారుల నవ్వులతో, వారి పాటలతో, రిత్యంతో శుక్రవారం మొత్తం ముదిగుబ్బ మండలం ఒక వేడుక వేదికగా కనిపించింది.


విద్యార్థులకు బహుమతులు మిఠాయిలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## విద్యార్థి దశ నుండే పుస్తకపఠనాన్ని అలవర్చుకోవాలి.. ఎంఈఓలు కృష్ణమూర్తి రాజు, సి యస్ నాయుడు ..

**అగళి, నవంబర్ 14:**
విద్యార్థి దశనుండే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి అని ఎంఈఓ లు కృష్ణమూర్తి రాజు సి ఎస్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ కృష్ణమూర్తి రాజు మాట్లాడుతూ చిన్నారుల కలలు చిరునవ్వులు అభిరుచులు ప్రతిభలు వెలుగులోకి వచ్చే రోజు కావడంతోఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా చాచా నెహ్రూ చిత్రపటాన్ని


బాలల దినోత్సవంలో పాల్గొన్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు


బాలల దినోత్సవంలో పాల్గొన్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు

ఏర్పాటు చేశారని అన్నారు. చాచా నెహ్రూ మన దేశానికి మొదటి ప్రధాని అని ఆయనకు చిన్నపిల్లలు (బాలలు) గులాబీ పువ్వులు అమితమైన ప్రేమ అని అన్నారు. కావున చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని అదే రోజు ఉంటే నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు అమోఘమని అన్నారు. అందుకే ఆయన ఆశయ అభిరుచులకు అనుగుణంగా విద్యార్థులంతా విద్యతోపాటు సమాజాన్ని చదువుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. చిన్నప్పటి నుండి పుస్తకాలను చదవటం అలవాటు చేసుకోవటం ద్వార విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని అన్నారు. విద్య అన్నిటికీ మూలమని విద్య ఉంటే అన్ని రంగాలలో రాణించవచ్చున్నారు. అందువల్ల ప్రతిఒక్కరూ మంచి నడవడికలతో వుంటూ మంచిగా చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓబుళపతి,సీనియర్ ఉపాధ్యాయురాలు హసీనా భాను, ఉపాధ్యాయులు రమేష్, కావ్య, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన అవసరం

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.. అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ..

**హిందూపురం, నవంబర్ 14:**
బాలలకు సంబంధించి చట్టంలో ప్రత్యేక హక్కులు ఉన్నాయని, వాటిపై అటు ఉపాధ్యాయులు ఇటు తల్లిదండ్రులు అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోనిదుర్గాబాయి దేశ్ ముఖ్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. బాలల కోసం ప్రత్యేకంగా చట్టాలు ఉన్నాయన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

తప్పనిసరిగా నిర్బంధ విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రులు చిన్నతనం నుండే పిల్లల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో పెట్టుకోవడం చట్టారీత్యా నేరమన్నారు. పిల్లలకు గుడ్, టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్య వివాహాలు నిర్వహించడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పిల్లలను దేశ భవిష్యత్తు నిర్మాణ సైనికులుగా భావించేవారని తెలిపారు. అనంతరం ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర, మురళి, నవేరా, గురునాథ్, అజయ్, పాఠశాల హెచ్‌ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

## నెహ్రూ సేవలకు నివాళులు.. ఘనంగా బాలల దినోత్సవం నిర్వహణ..

**బత్తలపల్లి,నవంబర్ 14:**
భారతదేశ మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా,58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలను గ్రంథాలయ అధికారిని రాజేశ్వరి ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ముందుగా సరస్వతి, నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ దేశానికి తొలి ప్రధానమంత్రిగా నెహ్రూ అందించిన విశేష సేవలను విద్యార్థులకు వివరిస్తూ, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.నేటి పిల్లలే రేపటి పౌరులు,వారే దేశానికి నిజమైన శక్తి స్వరంపాలు అని వక్తలు కొనియాడారు. చివరగా,విద్యార్థులచే జనగణమన జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో విద్యా దరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,ప్రిన్సిపాల్ లక్ష్మి, గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.


గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పిల్లలతో కలిసి బాలల దినోత్సవం నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారిని

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడి

## పది మంది పేకాటరాయుళ్ల అరెస్టు.. రూ.98,456 స్వాధీనం..

**బత్తలపల్లి, నవంబర్ 14:**
మండలంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న పది మంది పేకాటరాయుళ్లను ఆదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం బత్తలపల్లి పోలీసులు తెలిపారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మండలంలోని గంటాపురం గ్రామ శివారులోని పొలంలో గురువారం రాత్రి పెద్ద ఎత్తున జూదం అడుతున్నారని రాబడిన సమాచారం మేరకు ధర్మవరం 2వ పట్టణ సీఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ సిబ్బంది, బత్తలపల్లి పీఎస్ఐఐ నాగ ప్రసన్న తమ సిబ్బందితో కలిసి చేసిన దాడుల్లో 10 మంది పేకాటరాయుళ్లను పట్టుకొని వారి వద్ద నుంచి రూ. 98,456లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏడు ద్విచక్రవాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జూదాన్ని పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘ కొనసాగిస్తున్నారు అని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.


పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

# ఆలూడి పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

## పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ .. విశ్రాంత ఆర్మీ జవాన్ ఉమేష్..

**అగళి, నవంబర్ 14 :**
మండల పరిధిలోని ఆలూడి గ్రామం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని హెచ్.ఎమ్. ప్రమీళా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశం మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలూడీ గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ జవాన్ ఉమేష్ పాఠశాలలో ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నెహ్రూ కు పిల్లలన్న, గులాబీ పూలన్న చాలా ఇష్టమని ఆయన సేవలను గుర్తుచేసుకొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్ కట్ చేసి పిల్లలందరికీ పంచిపెట్టారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పెన్నులు రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఉమేష్ పంపిణీ చేశారు. విశ్రాంత ఆర్మీ జవాన్ ఉమేష్ మాట్లాడుతూ బాలలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని పిల్లలకు విద్య పైనే కాకుండా గేమ్స్ వినోదంపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉమేష్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయులు, మల్లేష్,రెడ్డి, బసవరాజు, రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.


పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేస్తున్న విశ్రాంత ఆర్మీ

# అప్పరాచెరువు, బత్తలపల్లిలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, నవంబర్ 14:**
ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన వేరుశనగ, ఆముదం పంటలలో పంటల దిగుబడి అంచనా కొరకు అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని అప్పరాచెరువు, బత్తలపల్లి గ్రామాల్లో ధర్మవరం ఆర్టీఓ కార్యాలయం నుంచి వచ్చిన డివిజనల్ డీవైఎస్టి గోపాల్ ఆధ్వర్యంలో ఏఈఓ శ్రీనివాసులు, పిఎస్ ,డాక్టర్ కెఎస్.లక్ష్మీనరసింహ శర్మ నిర్వహించారు. అప్పరాచెరువు గ్రామంలోని సర్వే నెంబర్ 82-1బిలో వి సంజీవరెడ్డి సాగు చేసిన ఆముదం పంటలో పంటకోత ప్రయోగం నిర్వహించగా నాలుగు కేజీల 450 గ్రాములు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 121 ఎలా సాంబశివ పొలంలో రెండు కేజీల 940 గ్రాములు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా బత్తలపల్లిలోని సర్వే నెంబర్ 85-20లో పార్వతమ్మ సాగు చేసిన వేరుశనగ పంటలో పంటకోత ప్రయోగం నిర్వహించగా ఒక కేజీ 820 గ్రాములు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఎ సత్యనారాయణ, వీఏఏ శ్రీకాంత్ రెడ్డి, వీహెచ్పి రామాంజనేయులు, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ అదికారులు మంజునాథ్, చాంద్భాషతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.


అప్రా చెరువులో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు



రెయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బాలల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

# 'నేటి బాలలే రేపటి పౌరులన్న నెహ్రూ ఆశయాన్ని సార్థకం చేద్దాం

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.. రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి..

**పెద్దకడబూరు, నవంబర్ 14 :**
'నేటి బాలలే రేపటి పౌరులు ' అన్న దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆశయాన్ని విద్యార్థులు సార్థకం చేయాలని కరస్పాండెంట్ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని రెయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు జె. పుల్లయ్య, ఫ్రాన్సిస్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, చరిత్రకారుడని కొనియాడారు. నెహ్రూ 1889, నవంబర్ 14న యుపీలో మోతిలాల్ నెహ్రూ, స్వరూపరాణి దంపతులకు సంపన్న కుటుంబంలో జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ మహాత్మాగాంధీతో కలిసి పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం సాధించారన్నారు. భారతదేశ తొలి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నెహ్రూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. దేశంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. నెహ్రూకు



నెహ్రూ వేషధారణలో నర్సరీ విద్యార్థి

బాలలు, గులాబి పువ్వులు అన్నా చాలా ఇష్టమని తెలిపారు. అందుకే నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14న బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులుగా మారి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు. పాఠశాల విద్యార్థుల ఉపన్యాసాలు, ఆటా పాటలు అందరినీ విశేషంగా



సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ గోవిందరెడ్డి

ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు కరస్పాండెంట్ గోవిందరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, నూర్, అశోక్, రమేష్, రంగమ్మ, జయశ్రీ, గీత, నాగరత్నమ్మ, రామకృష్ణ, గోపాల్, సుశీల, ప్రత్యూష, భార్గవి, రోజా, శ్రీరామ్, రాజు, తాయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# రైతులకు అండగా సహకార సంఘాలు

## సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు..

**పెద్దకడబూరు, నవంబర్ 14 :**
గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అండగా సహకార సంఘాల అండగా నిలుస్తున్నాయని సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని సొసైటీ ఆవరణలో సహకార పరపతి సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు సహకార సంఘాల ద్వారా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతోపాటు ఎరువులను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే సహకార సంఘాలలో ఉన్న ఖాతాదారులకు బీమా, ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సొసైటీల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, టీడీపీ బీపీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




సొసైటీ ఆవరణలో జెండా ఆవిష్కరించిన దృశ్యం



మాట్లాడుతున్న సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

## ఎంపీడీవో ప్రభావతి దేవి ..

**పెద్దకడబూరు, నవంబర్ 14 :**
ఉపాధి పథకం, పొదుపు సంఘాలలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో ప్రభావతి దేవి సూచించారు. శుక్రవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో నందు సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యసన, అవగాహనపై మండల స్థాయి వాలంటీరీ టీచర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యతను



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభావతి దేవి



వలంటీర్లకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ప్రభావతి

పెంచేందుకు ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దీని ముఖ్య ఉద్దేశ్యం అక్షరాస్యతను పెంచడం అన్నారు. మండలంలో మొత్తం 8300 మంది నిరక్షరాస్యులు ఉన్నారని తెలిపారు. మొదటి విడత కింద 1500 మందిని ఎంచుకున్నామన్నారు. 10 మందికి ఒక వాలంటీర్ ఉంటాడని, వీరికి వంద రోజుల్లో చదవడం, రాయడం నేర్పించవలసి ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా మార్చి నెల మూడో ఆదివారం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఒకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపీఓ ప్రతాప్, సూపర్ వైజర్ ఎమిలయ్య, పెద్దకడబూరు ఏపీఓ చంద్రశేఖర్, ఈసీ ఖాదర్ బాషా, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రతిభ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కౌతాళం, నవంబర్ 14:**
మండలం కేంద్రంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెనరా బ్యాంక్ మేనేజర్ కరుణాకర్ హాజరయ్యారు. కరస్పాండెంట్ సయ్యద్ బాషా, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయ బృందం ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నవభారత నిర్మాతలు కావున మీ భవిష్యత్తు విద్య పైనే ఆధారపడి ఉంటుందని, సమయం వృధా చేయకుండా విద్యార్థి దశ నుంచే మంచి



నెహ్రూకు నివాళులర్పిస్తున్న దృశ్యం



ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బాలల దినోత్సవం నిర్వహించిన దృశ్యం

క్రమశిక్షణ, నైతిక విలువలతో చదువుకుంటేనే తల్లిదండ్రుల ఆశయాలను.. మీ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. 1 వా తరగతి నుండి10 వా తరగతి తరగతి వరకు ఆడుతూ పాడుతూ సంతోషంగా ఉల్లాసంగా బాల్యాన్ని ఆస్వాదిస్తూ ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని తెలియజేశారు. అనంతరం ఆటల పోటీలలో,, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొమెంటులను అందజేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలు వీక్షించడానికి తల్లిదండ్రులకు ఎంతగానో, తల్లిదండ్రులు మురిసిపోయేలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ మైనుద్దీన్, పర్యవేక్షకులు జయలక్ష్మి, భీమేష్ ,రాజు, సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న, రామలక్ష్మి శిరీష ముంతాజ్ , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బాలల దినోత్సవంలో చిన్నారుల నృత్యప్రదర్శన.
పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న దృశ్యం

# ఎల్లప్ప తాత ఆలయ రహదారికి మరమ్మతులు

**పెద్దకడబూరు, నవంబర్ 14:**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారుల్లోని ఎల్లప్ప తాత ఆలయం రహదారికి మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న సహకారంతో సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప ఆధ్వర్యంలో శుక్రవారం సొంత నిధులతో మరమ్మతులు చేపట్టారు. ఎల్లప్ప తాత రహదారి వెంబడి ఉన్న పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విషయాన్ని టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రాఘవేంద్ర రెడ్డి చొరవతోనే రహదారికి జేసీపీ ద్వారా మరమ్మతులు చేపట్టామని సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి పూజారి ఈరన్న,,, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు, టీడీపీ నాయకులు చెవుల హనుమంతు, మదిరి చంద్ర, కురువ నాగప్ప, కురువ నాగరాజు, సుకురు, చాకలి వెంకటేశ్, గుండాలి పెద్ద వీరేష్ పాల్గొన్నారు.



రహదారికి మరమ్మతులు చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# ఆదోని అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా శిరీష

**ఆదోని, నవంబర్ 14 :**
ఆదోని మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా శిరీష శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న శిరీష పదోన్నతి పై ఆదోని మున్సిపాలిటీకి రావడం జరిగింది. 2011లో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది ప్రొద్దుటూర్, నగిరి, ఎర్రగుంట్ల, కమలాపురం మున్సిపాలిటీలో పనిచేయడం జరిగిందని, పదోన్నతిపై అనంతపురం నుండి ఆదోనికి రావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిపిఎస్ స్కీం జీవో విడుదల చేయడం జరిగిందని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బిపిఎస్ స్కీం పూర్తి వివరాల కోసం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు





అంగన్వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం

**పెద్దకడబూరు, నవంబర్ 14 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ నెహ్రూకు బాలలంటే చాలా ఇష్టమని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ చేసిన కృషి మరువలేనిదన్నారు. నెహ్రూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి

# కోసిగిలో విస్తృతంగా వాహనాల తనిఖీ

**కోసిగి, నవంబర్ 14:**
కోసిగి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నాడు కోసిగి సర్కిల్ సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి పిఎస్సై ఈశ్వర్ రావు సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఊరుకుంద రోడ్ ఆర్చ్ వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించి, వాహనాల తనిఖీల సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీట్‌బెల్ట్ వాడకపోవడం, వాహన పత్రాలు సక్రమంగా లేకపోవడం వంటి ఉల్లంఘనలు చేసిన వాహనదారులను గుర్తించి వారికి జరిమానా విధించడం జరిగిందని ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. అలాగే వారందరికీ ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాలను నివారించడానికి పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా కౌన్సెలింగ్ అందించడం జరిగిందన్నారు.. ప్రజల భద్రత కోసమే ఈ కార్యక్రమం నిర్వహించామని, భవిష్యత్తులో ఇలాంటి ఉల్లంఘనలు చేయకుండా కట్టుబడి ఉండాలని వారికి సూచించినట్లు రమేష్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**కోసిగి, నవంబర్ 14:**
కోసిగితోపాటు మండల పరిధిలోని పలు పాఠశాలల్లోనూ, ప్రవేట్ పాఠశాలల్లోనూ, అంగన్వాడీ కేంద్రాలలోనూ శుక్రవారం నాడు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల ప్రాధానోపాధ్యాలు మాట్లాడుతూ 14 నవంబర్ 1889 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ నందుమోతిలాల్ నెహ్రూ స్వరూప రాణిలకు జవార్ లాల్ నెహ్రు జన్మించినారు నెహ్రూ ఇంగ్లాండ్ నందు ఉన్నత విద్య అభ్యసించిన తర్వాత భారతదేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొని భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 ఆగస్టు 15 తేదీన ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి అప్పటినుండి 1964 సంవత్సరం వరకు ప్రధానమంత్రిగా పనిచేయడం జరిగింది .ఈయన భారతదేశానికి అభివృద్ధి పథంలో నడిపించి న మహనీయుడు నెహ్రూ పిల్లలు అంటే అమితా ప్రేమ అందుకోసం పిల్లలు చాచా నెహ్రుగా పిలిచేవారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.




నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న రెవిన్యూ డిఐజి రామలక్ష్మి

# సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### రెవిన్యూ డిఐజి రామలక్ష్మి ..

**ముద్దనూరు, నవంబర్ 14:**
స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రెవిన్యూ డిఐజి రామలక్ష్మి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించి, చిన్న కార్యాలయమైన ఆదాయ వనరులు 70% ఉందని సిబ్బందిని అభినందించారు. అలాగే కార్యాలయం సిబ్బందితో ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కి వచ్చిన వ్యక్తులను సమన్వయంతో, మాట్లాడుతూనూరు శాతం సంబంధ ప్రాంతాల వారు ఈ కార్యాలయానికి వచ్చేటట్లు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టార్ వెంకటరత్నమ్మ, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.



కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

# కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన

**రామకుప్పం, నవంబర్ 14:**
గ్రామాల్లో కుష్టువ్యాధిపై ప్రజలకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని డాక్టర్ పూజిత తెలిపారు. శుక్రవారం విజాలాపురం ప్రాథమిక ఆసుపత్రి వైద్య కేంద్రంలో జాతీయ కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
కుష్టువ్యాధిపై ఇంటింటా సర్వే ఈనెల 17 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఏఎన్ఎంలు ఇంటి సభ్యులందరినీ పరీక్షించి అనుమానిత కేసులను వైద్య పరీక్షలకు తరలించాలన్నారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, నొప్పి అనిపించని పుండ్లు, నడుము, కాళ్లు ,చేతులు కండరాల్లో బలహీనత, కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం తదితర లక్షణాలు ఉంటే ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో ఉచిత వైద్య చికిత్సలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు, ప్రమీల, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసి చైర్మన్ రాజు

# ఈ పంట ఆన్లైన్ నమోదు తప్పనిసరి

రామకుప్పం, నవంబర్ 14:
రైతులందరికీ ఈ పంట ఆన్లైన్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఏఎంసీ చైర్మన్ రాజు తెలిపారు. శుక్రవారం రైతు సేవ కేంద్రంలో గ్రామ సభలో మాట్లాడారు. ఈ పంట నమోదు సామాజిక తనిఖీలు చేసామన్నారు. రైతులు పండిస్తున్న పంటలన్నిటిని పరిశీలించి ప్రతి రైతుకు దగ్గరకు వెళ్లి పండించిన పంటలను నమోదు చేయాలని కోరారు. రైతు సేవ కేంద్ర ఇన్చార్జులు సకాలంలో పూర్తిచేసి రైతులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, నరసింహులు ,రామకృష్ణప్ప, కామరాజు నాయక్, విజయ్ కుమార్ రెడ్డి,మనేంద్ర నాయక్,నియాన్ రైతులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల అక్రమ కేసులకు కోర్టులో ఊరట

**రామకుప్పం, నవంబర్ 14:**
మండలంలోని కొంగనపల్లి పంచాయతీ కొల్లుపల్లి గ్రామంలో 2022 సంవత్సరంలో ఎనిమిదవ నెల , 24వ తేదీ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గ్రామాల్లో పర్యటించారు. చిన్నపాటి సంఘటనను గోరింతను కొండంత చేసి 36 మంది పై అకారణంగా కేసు నమోదు చేశారు. ఇందులో ఎనిమిది మందిని చిత్తూరు జిల్లా జైలులో నెలరోజుల పాటు ఉంచారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ జైలులో ఉన్న నేతలను పరామర్శించారు. నిజం నిలకడతో తెలుస్తుందని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. కుప్పం, చిత్తూరు కోర్టులందు గత మూడు సంవత్సరాల నుంచి తిరుగుతున్న ఫలితం లేకపోయింది. స్థానికంగా ఉన్న కొంగనపల్లికి చెందిన చిన్నకృష్ణ ,లవ కుమార్ టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించి కేసులను రాజీ చేసి సహకరించారు. కోర్టులో ఊరట లభించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారాం,రాష్ట్ర నేత మునస్వామి, నారాయణ చారి, సత్యేంద్ర శేఖర్, విశ్వనాథ్ నాయుడు, రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## బీసీల అభ్యున్నతికి ఆదరణ 3.0 సూపర్

**అనంతపురం, నవంబర్ 14:**
ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల పక్షపాత్రిగా, కుల వృత్తులను ఆధారంగా వారికి పనిముట్లను అందించి, ఆదరించాలని ఆదరణ పథకం తెచ్చిన మహానుభావుడని పద్మశాలి సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ పద్మశాలి పోతుల లక్ష్మీనరసింహులు బిసి సంక్షేమ కార్యాలయంలో అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

# మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

### బీహార్ ఎన్నికల్లో విజయం మోడీదే .. ప్రొద్దుటూరులో బిజెపి నాయకుల సంబరాలు.. బిజెపి పట్టణ అధ్యక్షులు పాలెం కిరణ్ కుమార్..

**ప్రొద్దుటూరు, నవంబర్ 14**
బీహార్ ఎన్నికల్లో విజయం మోడీదేనని బిజెపి పట్టణ అధ్యక్షులు పాలెం కిరణ్ కుమార్ అన్నారు. బీహార్ ఎన్నికల్లో విజయం సాధించడంతో ప్రొద్దుటూరులో బిజెపి నాయకుల సంబరాలు జరుపుకున్నారు. బిజెపి



బాణాసంచా కాలుస్తున్న బిజెపి నాయకులు



విజయోత్సవ సంబరాలలో పాల్గొన్న ప్రొద్దుటూరు బిజెపి అధ్యక్షులు పాలెం కిరణ్ కుమార్

పట్టణ అధ్యక్షులు పాలెం కిరణ్ కుమార్ నాయకత్వంలో శుక్రవారం సాయంత్రం పట్టణంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన బీహార్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రొద్దటూరు పట్టణ బీజేపీ కార్యాలయం నందు బాణాసంచాలతో ఘనంగా విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇలాగే మోడీ నాయకత్వం, భారతీయ జనతా పార్టీ భారతదేశం మొత్తం ముందుకు సాగాలని ప్రొద్దటూరు పట్టాన అధ్యక్షులు పాలెం రెడ్డి కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొర్రపాటి కంబగిరి , జిల్లా కార్యదర్శి బి జయలక్ష్మి , వెంకటేష్ , నారాయణ , మహేష్ ,గురు రాజేష్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

### ప్రభుత్వ సలహాదారు టిడి జనార్ధన్.. షాప్ ఛైర్మన్ రవి నాయుడు..

**ప్రొద్దుటూరు, నవంబర్ 14 :**
టిడిపి కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎల్లవేళలా అండగా ఉంటుందని అందుకు ఎవరు అధైర్యపడవద్దని పార్టీ కేంద్ర కార్యాలయ షాప్ ఛైర్మన్ రవి నాయుడు, ప్రభుత్వ సలహాదారులు టిడి జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం కడప జిల్లా ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధాకర్ గుంటూరు జిల్లా మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయకులను కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి,పూలబోకేను అందజేశారు .ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలకు



షాప్ ఛైర్మన్ రవి నాయుడును సన్మానిస్తున్న మార్కెట్ డైరెక్టర్ సుధాకర్



ప్రభుత్వ సలహాదారు టీడీ జనార్ధన్‌ను కలిసిన మార్కెట్ డైరెక్టర్ సుధాకర్

పార్టీ ఎల్లవేళలా అండగా ఉండడానికి జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.
అందులో భాగంగా కేంద్ర కార్యాలయానికి వివిధ సమస్యలు పై వచ్చే కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సవివరంగా విని పరిష్కరించడం జరుగుతుందన్నారు .ఎప్పటికీ ఇదేవిధంగా పార్టీ అధిష్టానం ముందుండి కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవడం జరుగుతుందని వారు వివరించారు. తమ సమస్యలను సవివరంగా విని తమకు న్యాయం చేయడానికి సహకరించిన సీఎం చంద్రబాబుకు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కు,పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు,పార్టీ నాయకులకు డైరెక్టర్ సుధాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు

### అర్బన్ సూపర్వైజర్ లక్ష్మమ్మ ..

**ప్రొద్దుటూరు, నవంబర్ 14**
ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని శ్రీరాముల పేట సెక్టార్. పవర్ హౌస్ రోడ్డు లోని మెర్జ్ సెంటర్ నందు శుక్రవారం బాల దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..సూపర్వైజర్ లక్ష్మమ్మ. నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు. అనంతరం ఆమె మాట్లాడుతూ. అర్పించారు. నవంబర్ 14న భారత తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు జరుపుకుంటామని. చిన్నపిల్లలు అంటే ఆయనకు ఎంతో ప్రేమ అభిమానం ఆప్యాయత చూపుతారని. నేటి బాలే రేపటి మన భారతదేశపు భవిష్యత్తు అని నెహ్రూ ఎల్లప్పుడూ అనేవారని పిల్లల కోసం ఆయన ఏదో ఒకటి చేయాలని పరితపిస్తూ ఉండేవారన్నారు. ఆయన ప్రత్యేకంగా పిల్లల కోసం చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ ప్రారంభించాలని. అందుకే ఆయన పుట్టిన రోజులు బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. స్వతంత్ర సమరయోధులు. ఈ సందర్భంగా దేశ నాయకుల వేషధారణలో చిన్నపిల్లల ఆకర్షణ ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి




బాలల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న సూపర్వైజర్ లక్ష్మమ్మ.

కార్యకర్తలు.రాణి. పద్మ. పిల్లలు. పిల్లల తల్లులు అంగన్వాడి ఆయాలు. తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు, నవంబర్ 14**
ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులోని మార్కెట్ వీధి. కోటవీధి. తిరుమల నాయుడుపేట. దస్తగిరిపేట సెక్టార్ లోని. మెర్జ్ సెంటర్ నందు శుక్రవారం అంగన్వాడి కార్యకర్తలు. దస్తగిరమ్మ. ఆదిలక్ష్మి. జ్యోతి.లు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అని, అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవం జరుపుకుంటారని, అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారని వివరించారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటామని, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుందని, నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారని



అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు అంగన్వాడి కార్యకర్తలు

తెలిపారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ. ఆయాలు. పిల్లలు. పిల్లల తల్లులు. వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయంపై సంబరాలు

**రామకుప్పం, నవంబర్ 14:**
బీహార్ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులు రెండు వందల మూడు విజయం సాధించడంతో రామకుప్పం కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం ఆటో సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున తపాకాయలు, బాణాసంచా పేల్చి, కేక్ కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రధానమంత్రి ఆదేశాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఎన్డీఏ కూటమి నేతలు పరస్పర సహకారంతో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషిచేశారన్నారు. ఈ విజయం దేశవ్యాప్తంగా గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, కూటమి నేతలు రాజసింహ, ఆంజనేయప్ప, నరసింహులు, నాగభూషణం, నందా రెడ్డి, జనార్దన్ రెడ్డి, కుమార్, నాగరాజు, కమల్నాథ్ రెడ్డి, సతీష్ ,హరి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు జరుపుకుంటున్న కూటమినేతలు

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**దువ్వూరు, నవంబర్ 14:**
బాలల దినోత్సవం దువ్వూరు అంగన్వాడి నాలుగో కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన దువ్వూరు అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి మన భారతదేశ భవిష్యత్తు అని నెహ్రూ ఎల్లప్పుడు అనేవారని పిల్లల కోసం ఏదైనా చేయాలని తప్పిస్తూ ఉండే వారన్నారు ప్రత్యేకంగా పిల్లల కోసం చిల్డ్రన్ ఫిలిం సొసైటీ ప్రారంభించారు అందుకే ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు. స్వాతంత్ర సమరయోధులు దేశ నాయకుల వేషధారణలు పిల్లలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, కవిత లీలావతి, సుభద్రమ్మ., ఆయేషా, రూహనోబి, అంగన్వాడి ఆయాలు, పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవం జరుపుకుంటున్న అంగన్వాడీలు

# స్వామిత్వ కార్యక్రమంలో ఇంటి యాజమాన్య హక్కు పత్రాలు

### డిడిఓ రామాంజనేయులు.. డిఎల్‌పిఓ నూర్జహాన్ ..

**దువ్వూరు, నవంబర్ 14:**
మండల పరిధిలోని మనేరాంపల్లి, ఎల్లాల కోట్టాల్ గ్రామాలలో స్వామిత్వ కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో జె.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ రామాంజనేయులు, డిఎల్ పివో నూర్జహాన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి ఒక్కరికి ఇంటి పత్రాలు లేనందున గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వే చేసి ఇంటి పత్రాలను తయారుచేసి, ఇంటి యజమానులకు అందజేశామని తెలిపారు. ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలోని ఇంటి యజమానులకు సర్వే చేసి పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు మీ ఇంటికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని ప్రజలకు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ , గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ , చల్లబషాయపల్లె మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




గ్రామ సభలు నిర్వహిస్తున్న అధికారులు

# పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### ఎంపీడీవో సుబ్బారెడ్డి ..

**దువ్వూరు, నవంబర్ 14 :**
గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత చేపట్టినట్లయితే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు .శుక్రవారం దువ్వూరు స్త్రీశక్తి భవనంలో మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు, వివోఎస్ లకు ఎంపీడీవో ఆధ్వర్యంలో దీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరత అభివృద్ధికి మంచి ఆదాయ వనరులకు గ్రామపంచాయతీలు కీలకమన్నారు. సొంత ఆలోచనలతో స్థానికంగా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రతి మండలంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.గ్రామాలలో పచ్చదనం ,పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా, హరితాంధ్రంగా మార్చడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన తెలిపారు . గ్రామస్థాయిలో చెత్త నిర్వహణ, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ వంటి అంశాలపై సభ్యులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం వేణు గోపాల్ రెడ్డి, స్త్రీనిధి మేనేజర్ బి. గూగుడు, వెలుగు సి సి లు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుబ్బారెడ్డి

# ఘనంగా బాలల దినోత్సవం

రామకుప్పం,నవంబర్ 14:
మండలంలోని విజలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజుపేట వద్ద గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు వివిధ వేషధారణలు వేయించారు. ఆట పోటీలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, నాగేశ్వరరావు, గాంధీ జ్యోతిశ్వర్ , చిన్నపిల్లలు పాల్గొన్నారు.



విజలాపురం హైస్కూల్లో పిల్లలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు




గ్రీన్ వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బహుమతులు చూపుతున్న పిల్లలు


నెహ్రూ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

## నెహ్రూ జయంతి వేడుకలు

**హిరమండలం , నవంబర్ 14 :**
హిరమండలం మండలంలోని ధనుపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుంట ముక్కల గోపి అధ్యక్షతన, పాతపట్నం కు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న, పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి వేడుకలు నిర్వహించారు.నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పది టాపర్ మువ్వల వేణు మాధవి రామరాజు అభినందన పురస్కారం, నగదు పురస్కారం అందజేశారు తల్లిదండ్రులు మువ్వల శ్రీరాములు పార్వతి దంపతులకు,సన్మానం చేశారు నృత్య ప్రదర్శన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దారపు డిల్లేశ్వరరావు , హిరమండలం మండ విద్యాశాఖ అధికారి కిలారి రాంబాబు , సారవకోట మండల విద్యాశాఖ అధికారి మడ్డు వెంకటరమణ . రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి తూలుగు షణ్ముఖరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గేదెల ఢిల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్. శ్రీదేవి, ఎం. శ్రీధర్ , కె .ధర్మారావు ,ఎం. జయరాజ్, కె .చిరంజీవులు, ఎ. గోవిందరావు, ఎం. విశ్వనాథం, ఎ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

## కొత్తూరులో గ్రంథాలయ వార్షికోత్సవాలు
### లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు..

పాతపట్నం, నవంబర్ 14:
కొత్తూరు మండల కేంద్రంలో గ్రంథాలయ భవనంలో 58వ గ్రంథాలయ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ గ్రంథాలయాలు అనేవి దేవాలయాలనీ అన్నారు. అటువంటి దేవాలయాలు నిత్యం జీవితంలో మేధోసప్పత్తి పెంపొందించడానికి కృషి చేస్తాయని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజూ పుస్తక పఠనం చేయాలని తద్వారా వివేకాన్ని పెంపొందించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, టీడీపీ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శమ్మాన ఉదయ్ కుమార్, టిడిపి పార్టీ తెలుగు యువత జనరల్ సెక్రటరీ బూరాడ శంకరరావు, మాజీ సర్పంచ్ పడాల వెంకట క్రిష్ణ, బోర శ్రీరాములు,ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనంద్ రావు , ఎం ఈ ఓ గోవిందరావు, విజ్ఞాన భారతి ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు, ఉపాధ్యాయులు తెంబూరు ఇందిర విద్యార్థులు, పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓటరు నమోదు ప్రక్రియ
### తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ..

**పెద్దకడబూరు, నవంబర్ 14 :**
ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శిని బీఎల్ఓలను ఆదేశించారు. శుక్రవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు సవరణ, కొత్త ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కొత్త ఓటరు నమోదు, మృతులను, పెళ్లైపోయిన వారిని విచారణ జరిపి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ గీతా ప్రియదర్శిని
సమావేశానికి హాజరైన బీఎల్వోలు

## తాడిపత్రి ఎన్‌జిజిఓ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**యాడికి, నవంబర్ 14 :**
తాడిపత్రి ఎన్‌జిజిఓ అసోసియేషన్ ఎలక్షన్స్ శుక్రవారం ఏకగ్రీవంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి తాలూకా ఎన్‌జిజిఓబాడీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కోసంఎంజి జీవో అనంతపురం జిల్లా శాఖ నుండి ముగ్గురిని ఎలక్షన్స్ ఆఫీసర్లుగా పంపింది. ఎలక్షన్ ఆఫీసర్ గా మహేశ్వర్ రెడ్డి ఓ ఎలక్షన్ ఆఫీసర్గా వెంకటేష్ బాబు అబ్జర్వ్ గా ప్రవీణ్ కుమార్ వచ్చారు. తాలూకా బాడీ నందు 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది తాడిపత్రి ఎన్‌జిజిఓ సహాయ అధ్యక్షుడుగా శ్రీనివాసులు , అధ్యక్షునిగా వాసు మూర్తి యాదవ్, సెక్రటరీగా లక్ష్మి దేవి, కోశాధికారిగా కే సురేష్ బాబును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, స్టేట్ ఉపాధ్యక్షులు మాధవ్ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్. జిల్లా మహిళా వింగ్ చైర్మన్ జమ్మిలా బేగం, పాల్గొన్నారు. అలాగే తాడిపత్రి మహిళా విభాగం చైర్మన్‌గా సువర్ణ, కో చైర్మన్‌గా వై ఆర్ శ్రీవాణి, సెక్రెటరీగా బాలమణిని ఎన్నుకున్నారు.


తాడిపత్రి ఎన్‌జిజిఓ సహాయ అధ్యక్షుడు శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం


తాడిపత్రి ఎన్‌జిజిఓ అసోసియేషన్ సభ్యులతో ఎలక్షన్ అధికారులు

## రూ. 87 లక్షలతో ఎల్ఎన్ పేట రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు

**ఎల్ఎన్ పేట, నవంబర్ 14 :**
ఎల్ ఎన్ పేట జంక్షన్ నుండి లక్ష్మీ నర్సు పేట,మిరియాపల్లి,వాడవలస,దబ్బపాడు గ్రామాల గుండా తురకపేట జంక్షన్ కు ఆర్ అండ్ బి అధికారులు తారు రహదారి నిర్మాణం చేపట్టారు.గత కొన్నేళ్లుగా అభివృద్ధి చేయకపోవడం పూర్తి శిధిలావస్థకు చేరుకుంది.వీటిలో భాగం గా లక్ష్మీ నర్సు పేట గ్రామంలోని బస్టాండ్ నుండి జూనియర్ కాలేజి వరకు రహదారి మధ్య లో పెద్ద గుంతలు ఏర్పడి నీటి గుంటలు గా మారింది.పూర్తి గా మట్టితో నిండి వర్షాలకు వాహనాలు రాకపోకలతో మురికి బురద గుంటగా తయారై దుర్గంధం తో రోగాలు బారిన పడి పరిస్థితులు నెలకొన్నాయి.పాదచారులు ముక్కు మూసుకొని వెళ్లవలిసిన పరిస్థితులు ఏర్పాడ్డాయి.గ్రామస్తులు, ప్రయాణీకులు, హైస్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటితోపాటు గ్రామం లోని మెగా మంచి నీటి పథకం తరచూ మరమ్మతులు


ఫిర్యాదారునికి వివరాలు అందిస్తున్న ఆర్ అండ్ బి ఎఇఇ


ఆర్ అండ్ బి తారు రహదారి మట్టితో నిండిన దృశ్యం

గురికావడం గ్రామస్తులు మంచి నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడానికి లక్ష్మీ నర్సు పేట గ్రామానికి చెందిన భజరంగ్ దళ్ సంయోజక్ (కన్వీనర్) కొయ్యాన.కిరణ్ కుమార్ జిల్లా స్థాయి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.వీటి పై ఆయా శాఖల అధికారులు స్పందించారు.రూ 87 లక్షల తో రహదారి అభివృద్ధి కి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు హిరమండలం ఆర్ అండ్ బి సెక్షన్ ఎఇఇ బి.గోపాలరావు శుక్రవారం వివరాలు అందజేశారు.నిధులు మంజూరుయ్యతే టెండర్లు పిలిచి పనులు చేపడతామని ఎఇఇ తెలిపారు.

## మధుమేహం నివారణపై ప్రజలకు అవగాహన

**హిరమండలం , నవంబర్ 14 :**
హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, పిహెచ్ సి పరిధి లోని హిరమండలం -1,2,3,అంబావిల్లి, పెద్ద కిట్టలపాడు, సుబలయ కేంద్రాలు వద్ద ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి మధుమేహ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి ఎ. గౌతమి మాట్లాడుతూ మధుమేహ వ్యాధి రాకుండా



మధుమేహంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


మధుమేహంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధి సోకినవారు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఈ. కార్యక్రమంలో పిహెచ్ ఎన్ - ఆర్. ఆదిలక్ష్మి, హెచ్ వి రోజారమణి, ఆరోగ్య సహాయకులు వి.ఎం వెంకటరాజు, జి. రామారావు, తో. సరోజినీ, ఫార్మాస్టు బి. జ్యోతి ఎం ఎల్ హెచ్ పి లు దేవిక, కవిత పాణిగ్రహీ, ఎ. వినీత, బి. జ్యోతి స్వర్ణ ఎఎన్ఎం లులు. దమయంతి. సిహెచ్. రామాబాయి, సి హెచ్ లక్ష్మి, జ్యోతి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలను వ్యవసాయంలో అగ్రగామి చేయడమే సీఎం లక్ష్యం

### మహిళా రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం వార్షిక మహాసభ... టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, ఏపీఎం సురేఖ..

**బెళుగుప్ప, నవంబర్ 14:**
మహిళలను వ్యవసాయ రంగంలోనూ అగ్రగామి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాజీ వైస్ ఎంపిపి దుద్దేకుంట తిమ్మప్ప పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రవితేజ మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం సురేఖ ఆధ్వర్యంలో వ్యవసాయ,అనుబంధ మహిళా రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలను డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధికి కృషిచేసిన ఘనత సీఎం చంద్రబాబు కే దక్కుతుందన్నారు. మహిళలను వ్యవసాయ అనుబంధ రైతు ఉత్పత్తి తదితరుల వాటిలో కూడా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏపీఎం సురేఖ మాట్లాడుతూ


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, ఏపిఎం సురేఖ


సమావేశానికి హాజరైన మహిళా రైతులు

మహిళ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ద్వారా ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు తక్కువ రేట్లకు అందించడం జరుగుతుందని, ఉమ్మడిగా వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి మహిళా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ మహిళ రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా వ్యాల్యూ చేయను, అడిషన్ మరియు మహిళ రైతులు పండించిన పంటలకు దళారుల ద్వారా నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రవితేజ మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా మండల సమాఖ్య ద్వారా పంటల కు కావలసిన పెట్టుబడి మరియు జీవనోపాదులకు రుణాలను అందించడం ఎన్ఆర్ఎల్ఎమ్ ద్వారా మహిళా రైతు సంఘ సభ్యులకు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరబోతున్నాయని, పురుగుమందులు లేని ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు తెలియజేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక పంట దిగుబడులు కూడా పొందడానికి మహిళా సంఘ రైతులు అభివృద్ధి చెందడానికి మండలంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఏపీఎం సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ దూద్దేకుంట తిమ్మప్ప, అలాగే ఎక్స్ ఎంపీపీ తిమ్మప్ప కోనాపురం టీడీపీ నాయకులు గోవింద్, సిసి లు రాంప్రభూ, మంజునాథ,శివప్రసాద్, నారాయణప్ప,అకౌంటెంట్ నాగమణి,మహిళా రైతు సంఘం లీడర్లు హాజరయ్యారన్నారు...

## భాష్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు , నవంబర్ 14:**
పట్టంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ , రాయలసీమ జెడ్ ఈఓ మాచాని కవితల ఆదేశాల మేరకు భాష్యం స్కూల్లో బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెడ్ఈఓ మాచాని కవిత మాట్లాడుతూ భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకునే సందర్భంగా పిల్లలను ఉద్దేశిస్తూ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు జెడ్ ఇ ఓ కవిత, ప్రిన్సిపల్ నాగరాజ్, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో పాఠశాల హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.


ఆటపాటలతో అలరిస్తున్న విద్యార్థినులు


విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

## ఎమ్మిగనూరులో నకిలీ ఫోన్ పే మోసం

**ఎమ్మిగనూరు , నవంబర్ 14:**
ఎమ్మిగనూరు లక్ష్మీపేటలో నకిలీ ఫోన్ పే ద్వారా మోసం జరిగింది. మహబూబ్ చికెన్ సెంటర్‌లో ఓ వ్యక్తి మూడు కిలోల చికెన్ కొనుగోలు చేసి, ఫోన్ పే ద్వారా చెల్లించానని చెప్పి వెళ్లిపోయాడు. వ్యాపారం రద్దీగా ఉండటంతో తరువాత చెక్ చేసుకున్న దుకాణదారు మహబూబ్ బాషాకు ఖాతాలో డబ్బులు పడకపోవడంతో ఆందోళన చెందాడు. ఈ ఘటనపై స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




ఎస్ఐగా కె. వెంకటేష్‌ను సన్మానిస్తున్న టిడిపి నేతలు

## కొత్తూరు ఎస్సైని కలిసిన టీడీపీ నాయకులు

**పాతపట్నం, నవంబర్ 14**
కొత్తూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కె. వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాకవరం ఎంపిటిసి చీకటి వీర్రాజు, కడుము ఎంపిటిసి వలురౌతు గోవిందరావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు శమ్మాన ఉదయ్ కుమార్,కొత్తూరు మండల తెలుగు యువత జనరల్ సెక్రటరీ బూరాడ శంకరరావు, తెలుగుదేశం యువ నాయకులు బూరాడ కమలహాసన్, లోతుగెడ్డ మధు ఉన్నారు.


కొత్తూరులో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## సత్యసాయి శత జయంతి వేడుకలు
### లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ..

**పాతపట్నం, నవంబర్ 14 :**
కొత్తూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు,లోతుగెడ్డ భగవాన్ నాయుడు, పాగిరి రవి, టంకాల విశ్వేశ్వరరావు, కోరాడ వెంకట రమణ, సంతోష్, పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం పట్ల హర్షం
### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వాన.సోమేశ్వరరావు ..

**ఎల్ఎన్ పేట, నవంబర్ 14 :**
బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే ఘనవిజయం సాధించడం పట్ల బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వాన.సోమేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ భారతదేశం ను ఒక వికసిత భారతదేశం గా నిలపాలని ఆకాంక్షతో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అహర్నిశలు శ్రమకు బీహార్ ప్రజలు



ఇచ్చిన తీర్పు ఈ ఎన్నికల ఫలితాలని తెలిపారు. ఈ విజయ దుందుభి కాంగ్రెస్ కు కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటిదని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు ఎన్డీఏ ప్రభుత్వం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆనందోత్సవాల జరుపుకున్నారు.


కాణిపాకం ఆలయం హుండీ కానుకలు లెక్కిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న నాయకులు

## మాక్ అసెంబ్లీకి ఉపరహాల్ దస్తగిరమ్మ ఎంపిక

**కౌతాళం, నవంబర్ 14:**
మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఉపరహాల్ దస్తగిరమ్మ ఎంపికయ్యారు. దస్తగిరమ్మ ఎంపిక పట్ల కౌతాళం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అల్లూరి వెంకటపతి రాజు , తెలుగుదేశం పార్టీ కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తెలుగుయువత నాయకులు గొట్టయ్య, సుభాన్ బాష తదితరులు పాల్గొన్నారు.


దస్తగిరమ్మను అభినందిస్తున్న నాయకులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేష్

## ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

**కనేకల్ నవంబర్ 14 :**
మండల పరిధిలోని జక్కలవడికి గ్రామంలో నిర్వహించిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ మరియు ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గర్భకోష చికిత్స శిబిరాన్ని అధికారులు ఈవో డి ఎల్ డి ఏ డాక్టర్ వెంకటేష్ రైతులకు ప్రయోజనాలు పశుగ్రాస అభివృద్ధి ఆధునిక పశుసంవర్ధన పద్ధతులపై లోతైన మార్గదర్శకం అందించారు. పర్టిలిటీ మెరుగుదలకు అవసరమైన చర్యలు శాస్త్రీయ పశుసంవర్ధన పద్ధతులు ఏడాదికో దూడ అమలు నమూనాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. పశువుల ఆరోగ్య తనిఖీల్లో చురుకైన పాత్ర పోషించి సమతుల ఆహారము ఖనిజ మిశ్రమాల ప్రాముఖ్యతపై రైతులకు కీలక సూచనలు ఇచ్చారు. జక్కలవడికి గ్రామం పశుసంవర్ధన రంగంలో మోడల్ గ్రామంగా ఎదిగే అవకాశం ఉందని అధికారులు అన్నాడు. సుమారు 63 పశువులకు ఉచిత ఆరోగ్య చెకప్ లు అలాగే అవసరమైన చికిత్సలు మినరల్ మిక్సర్ అవసరమైన హార్మోన్ ఇంజక్షన్లు ఇతర అవసరమైన ఇంజక్షన్లు టాబ్లెట్లు రైతులకు పూర్తిగా ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటరమణ శ్రీకాంత్ వెంకట్ రెడ్డి ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఏటీఎం కార్డులను అందిస్తున్న హెచ్ఎం వేణుగోపాల్

## విద్యార్థులకు ఏటీఎం కార్డులు పంపిణీ

**కనేకల్ నవంబర్ 14 :**
మండల పరిధిలోని హనకన హాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏటీఎం కార్డులను శుక్రవారం పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్ పంపిణి చేశారు. తగ్గుపర్తి గ్రామీణ బ్యాంకులో జీరో అకౌంట్ లను చేయించామని ప్రభుత్వం అందించే విద్యాధీనం తదితర పథకాలకు అందుబాటులో ఉండే విధంగా జీరో అకౌంట్ చేయించి ఏటీఎం కార్డులు సైతం అందించమన్నారు. దాదాపు 100 అకౌంట్ చేయించి 100 ఏటీఎం కార్డులను అందించమని హెచ్ఎం వేణుగోపాల్ తెలిపారు.



ఆర్డిటి పిల్లలకు స్వెటర్లు అందిస్తున్న టిడిపి సీనియర్ నాయకుడు మరియప్ప దంపతులు

## శ్రీ గౌరసంద్రం మారెమ్మ దేవికి ప్రత్యేక పూజలు

**అమ్మవారికి వెండి కన్నుల వితరణ ఎక్సైజ్ సీఐ అన్నపూర్ణ..**

**బెళుగుప్ప, నవంబర్ 14:**
బెళుగుప్ప లో కొలువైన శ్రీ గౌరసంద్రం మారెమ్మ దేవి ఆలయంలో కార్తీక మాసం శుక్రవారం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి భక్తురాలు ఎక్సైజ్ సీఐ అన్నపూర్ణ అమ్మవారికి వెండి కన్నులను వితరణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం అమ్మవారి పూజారులు అన్నపూర్ణ, ఇతర భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ప్రత్యేక అలంకరణలో గౌరసంద్రం మారెమ్మదేవి



అమ్మవారికి వెండి కన్నులు అందించిన ఎక్సైజ్ సిఐ అన్నపూర్ణ, మిత్రులు..





రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు. కార్యకర్తల బైక్ ర్యాలీలో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు

# పార్టీకి కార్యకర్తలే బలం, ప్రజలే బలగం..

### మండల కన్వీనర్ల ప్రమాణ స్వీకారోత్సవం.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, కాలువ..

**డి హిరేహాల్/ రాయదుర్గం, నవంబర్ 14**
దివంగత అధినేత నందమూరి తారక రామారావు అణగారిన వర్గాల వారిని రాజకీయంగా సామాజికంగా చైతన్యం తెచ్చేందుకు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బలం కార్యకర్తల భుజాలపైనే ఉందని, ప్రజలే అసలైన బలగమని రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణం సమీపంలోని మద్యాహ్నేశ్వర స్వామి కళ్యాణమంటపం ఆవరణముందు శుక్రవారం సాయంత్రం నిర్వహించిన నూతన మండలాల కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జిల ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమం ముందుగా పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపం ముందు ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నిరుపేదల ఆధ్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు వేల మంది కార్యకర్తల బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. టిడిపి బైకు కార్యకర్తల ర్యాలీ రాయదుర్గం పట్టణం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ శ్రీ మధ్యాహ్నమేశ్వర స్వామి కళ్యాణమండపం వరకు బైక్ ర్యాలీ జరిగింది. నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయం నుండే రాయదుర్గం పట్టణంలో జరుగుతున్న కార్యక్రమానికి వివిధ మండలాలకు చెందిన టిడిపి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రమాణ స్వీకారోత్సవం సందడిని రెట్టింపు చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవం వేదికపై ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు

కార్యకర్తల సేవ కష్టపడి సేవ చేసే నిబద్ధతే తెలుగుదేశం పార్టీకి అత్యంత మహాబలం చేకూరిందని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు. ప్రజల సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు కోసం పార్టీ మరింత దగ్గరగా పనిచేస్తుందని ఎమ్మెల్యే కాలువ అన్నారు. కొత్తగా ప్రమాణం చేసిన మండల కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జులు ఇతర పార్టీ అనుబంధ సంఘాలు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గం వరకు పార్టీ పరిపాలన బలోపేతం కావడంలో మీ కృషి పాత్ర కచ్చితంగా పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కోరారు. ప్రతి ఇంటా పార్టీ



కొత్తగా ఎన్నికైన మండల కన్వీనర్లతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

ఆశయాలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేయడానికి మండల గ్రామస్థాయి నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన హీరేహాల్ కనేకల్ గుమ్మగట్ట మండలాల కన్వీనర్లు పాటిల్ మోహన్ రెడ్డి, వన్నరెడ్డి, కాలువ సన్నన్న రాయదుర్గం పట్టణం పార్టీ ఇంచార్జ్ బండి కృష్ణమూర్తి అలియాస్ చిన్న ల చేత పార్టీ జెండా ముందు ప్రమాణం చేయిస్తూ శ్రద్ధ తో పనిచేస్తామని సంకల్ప భద్రత వ్యక్తం చేశారు. నాయకులు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తల హర్షధ్వనాల మధ్య ప్రమాణ స్వీకారోత్సవం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణం చేసిన మండల కన్వీనర్లకు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కొన్ని సూచనలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో నెలకొకసారి సమావేశాలు నిర్వహించి పార్టీ పరిస్థితి సమస్యలను తెలుసుకోవాలి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరాలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సూచించారు. ముఖ్యంగా యువతను పార్టీలోకి తీసుకురావడానికి గ్రామాల్లో పట్టణాల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. అలాగే మహిళలను భాగస్వామ్యాన్ని పెంచేందుకు గ్రామాల వారిగా మహిళల కమిటీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సూచించారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి పార్టీ ఆశయాలు ప్రభుత్వ పథకాలు వివరించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మాట నిలబెట్టామని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టి సంవత్సరంలోపే సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్ పెంపు ఉచిత గ్యాస్ తల్లికి వందనం అన్నదాత సుఖీభవ శ్రీ శక్తి వంటి పథకాలు ప్రవేశపెట్టామని ఆయన అన్నారు. గ్రామాల్లో బూతు స్థాయి బలాన్ని పెంపొందించేలా బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాలువ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శివ యాదవ్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశులు, రాయదుర్గం మార్కెట్ యాడ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి, కొత్తగా ఎన్నికైన మండల కన్వీనర్లు పాటిల్ మోహన్ రెడ్డి వన్నారెడ్డి కాలువ సన్నన్న రాయదుర్గం పట్టణం ఇంచార్జ్ బండి కృష్ణమూర్తి సీనియర్ నాయకులు టంకశాల హనుమంతు పి పురుషోత్తం పి ధనార్ధన ఎంపీటీసీలు మొండి మల్లికార్జున తలారి గంగాధర తోపాటు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







సన్ రైజర్స్ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలు సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ-2 హరికృష్ణ. విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

# సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

### నెహ్రూకి ఘన నివాళి.. విద్యార్థులకు బహుమతుల ప్రధానం.. ఎంఈఓ -2 హరికృష్ణ, కరస్పాండెంట్ మారెన్న..

**బెళుగుప్ప, నవంబర్ 14:**
బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం భారతదేశపు మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి -2 హరికృష్ణ పాల్గొన్నారు. పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ మారెన్న,ఎంఈఓ-2 హరికృష్ణ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఎంఈఓ -2 హరికృష్ణ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ తన జీవితాంతం పిల్లలను వారి కులం, మతం, సంస్కృతి, లేదా ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా అభిమానించారు, మరియు ప్రేమించేవారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, అందుకే వారిని బాగా తీర్చిదిద్దాలని బాగా చదివించాలని అభిప్రాయపడ్డారు. దేశానికి ప్రధానమంత్రి అయినప్పటికీ, పిల్లలతో సరదాగా గడిపేవారు. “నేటి బాలలే రేపటి పౌరులు”అన్నారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తించడంతోపాటు, పిల్లలంటే ఇష్టం కాబట్టి నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు వకృత్వపు, వ్యాసరచన, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. ముఖ్యంగా నెహ్రూ వేషధారణ తో చిన్నారి సుశాంత్ రెడ్డి ఎంతగానో ఆకట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 హరికృష్ణ, కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ, రషీద, నాగవేణి, మమత, ఎర్రిస్వామి, శిరీష, మాలశ్రీ, అంజలి, నవీన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .









ఆట పాటలతో అలరించిన చిన్నారులు

## రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భరత్

**బెళుగుప్ప, నవంబర్ 14:**
బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి భరత్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-19 బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ గోపాల్ రెడ్డి తెలిపారు. గత నెల అక్టోబర్ 14 న ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్, అనంతపురం నందు జరిగిన బేస్ బాల్ జిల్లా స్థాయి ఎంపిక లలో భరత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు.తూర్పుగోదావరి జిల్లా,కోవూరు లో ఈనెల 15నుండి 17 నవంబర్ వరకు జరిగే అండర్-19 బేస్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాల్గొనడానికి వెళ్ళాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన భరత్ ను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిత , స్కూల్ కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించి రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం తో తిరిగి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి భరత్‌ను అభినందిస్తున్న ఇన్చార్జి హెచ్ఎం సరిత, పిడి గోపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు నాగరాజు

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కనేకల్, నవంబర్ 14:**
కనేకల్: భారత దేశ మొదటి మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలో బాలల జయంతి దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాజశేఖర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజశేఖర్ మాట్లాడుతూ నెహ్రూ చాచా కు పిల్లలనన్నా, దేశమన్నా, గులాబీ పూలు, తెల్లటి పావురం అన్న ఎంతో ఇష్టమన్నారు. నెహ్రూ స్వతంత్ర సమరంలో పాల్గొని ఎక్కువగా జైలు జీవితం గడిపి స్వతంత్ర భారత దేశానికి తొలి ప్రధాని అయ్యారన్నారు. పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారని నెహ్రూ గారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి మంచి దేశ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యానికేతన్ పాఠశాల, లిటిల్ ఏంజిల్స్, ఆతావుల్లా,తదితర ఈఎంఐ స్కూల్లో బాలల దినోత్సవం గానంగా జరుపుకున్నారు. కనేకల్ క్రాస్ లోని ఆర్డిటి కార్యాలయంలో సైతం దివ్యాంగులుతో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. సీనియర్ టిడిపి నాయకులు టిడిపి నాయకులు వేలూరి మరియప్ప కుటుంబ సభ్యులతో కలిసి పిల్లలకు భోజనం మరియు స్వెక్టర్లు అందించారు ఈ కార్యక్రమంలో ఉప్పర సంఘం అధ్యక్షుడు ఆనంద్ రాజ్, లాలెప్ప, చంద్రశేఖర్ గుప్తా,బిటి రమేష్, చాంద్ భాషా, తదితర నాయకులు పాల్గొన్నారు.





జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న హెచ్ఎం రాజశేఖర్

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా చిల్డ్రన్స్ డే

**డి.హిరేహాల్, నవంబర్ 14 :**
డి హీరేహల్ గ్రామంలోని ఏడవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నట్లు అంగన్వాడి టీచర్ భాగ్యవతిభాయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పిల్లలతో కలిసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం ముందుగా దివంగత నేత జాతీయ నాయకులు మాజీ ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆటలు పాటలు నృత్యాలు కూడిన ప్రదర్శనలు నిర్వహించుకున్నారు. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరిస్తూ కార్యక్రమంలో మిఠాయిలు పంచుకొని విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త పి.భాగ్యవతిభాయ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం విద్య పోషక ఆహారంపై ప్రత్యేక దృష్టితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరు వినిగించుకోవాలని ఆమె కోరారు. పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. చిన్నారుల నవ్వులతో ఉత్సాహభరితంగా మారింది.



చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న అంగన్వాడి సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు

## అర్ధనారీశ్వరుడి అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, నవంబర్ 14:**
పెన్నా పరివాహక ప్రాంతంలో వెలిసిన చారిత్రాత్మక క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా 24వ రోజున శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి సాయంత్రం అర్ధనారీశ్వరుడి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి క్షీరాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు గావించిన అనంతరం పుష్పాలతో సుందరంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వినాయక స్వామిని నుదుట ధరించి దర్శనమిచ్చారు. భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.





వినాయక స్వామిని నుదుట ధరించిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి. అర్ధనారీశ్వరుడు అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర



పుట్టపర్తి డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

# మానసిక ఒత్తిడితోనే మధుమేహం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజ్..

**పుట్టపర్తి, నవంబర్ 14 :**
అనవసరపు మానసిక ఒత్తిడితోనే అత్యధికంగా ప్రజలు మధుమేహ వ్యాధికి గురవుతున్నారని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపం మధుమేహ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ జిల్లాలో 81,272మందికి మధుమేహం వున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది కేసులు పెరుగుతున్న కారణంగా జీవనశైలి, మార్పులు మధుమేహ నియంత్రణకు మొదటి మెట్టు అనే సందేశం ద్వారా ప్రజలు మధుమేహం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలోనూ 18ఏళ్ల వయసు పైబడిన వారికి ఉచిత ఆరోగ్య పరీఓలు నిర్వహిస్తున్నామన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత తదితర పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందజేస్తున్నామన్నారు. ఇంటింటికీ వెళ్లే ఆరోగ్య బృందం అలాంటి వ్యాధులున్న వ్యక్తుల పర్యవేక్షణ చేస్తూ, ఆరోగ్యంగా వుండేందుకు మందులివ్వడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలుకూడా వివరిస్తుంటారన్నారు. మన ఆరోగ్యం ..మన చేతల్లోనే అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆరోగ్య జీవనం కోసం యోగా, ధ్యానం, ఇతర వ్యాయామాలు చేయడంతోపాటు అనారోగ్యకారకాలైన చెడు అలవాట్లకు దూరంగా వుండాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డాక్టర్ ఫైరోజ్ వివరించారు. ఈకార్యక్రమంలో డీసీహచ్ఎస్ డా..మధుసూధన్, డీఐవో డా..సురేష్‌బాబు, డీపీఎంవో డా..నాగేంద్రనాయక్, పీవో డా. సునీల్, ఎపిడెమియాలజిస్ట్ బాలాజీనాయక్, సామాజిక ఆరోగ్య విస్తరణాధికారి పొరకల వన్నప్ప, కార్యాలయ సూపరింటెండెంట్ ఫైరోజ్, ఆరోగ్య బోధనాధికారి చంద్ర తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

## బాలల పట్ల నెహ్రూ ప్రేమకు చిహ్నంగా శాంతి పావురాల ఎగురువేత ..

**బత్తలపల్లి, నవంబర్ 14:**
బాలల పట్ల నెహ్రూ ప్రేమకు నిదర్శనమే బాలల దినోత్సవం అని, ఆయన ప్రేమకు చిహ్నంగా శాంతి పావురాలు ఎగరవేసి బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం బత్తలపల్లిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీజ్యోతి, విజేత, విద్యాధరి, విజ్ఞాన భారతి హైస్కూల్ నందు వేడుకలను ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, వెంకటరాముడు, లక్ష్మి, కవిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల వేడుకల్లో పాల్గొన్న వారు నెహ్రూ గొప్పతనాన్ని గురించి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడి దేశానికి తొలి ప్రధానిగా పండిత్ నెహ్రూ అందించిన సేవలను కొనియాడారు. ఆయన జీవితం విజయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. పిల్లల పట్ల ఆయనకు ఉన్న అపారమైన ప్రేమ ఆప్యాయత కారణంగానే ఆయన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవాలని కోరుకోకుండా తన పుట్టినరోజును బాలల దినోత్సవం గా ప్రకటించి, పిల్లలందరికీ అంకితం చేశారన్నారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు అని కొనియాడేవారని గుర్తు చేసుకున్నారు. నేటి బాలలే దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని ఆయన నమ్మేవారని తెలుపుతూ, బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. బాలల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని నెహ్రూ శాంతియుత భావజాలాన్ని ప్రతిబింబిస్తూ శ్రీ జ్యోతి హై స్కూల్ పాఠశాలలో చిన్నారులతో కలిసి ప్రధానోపాధ్యాయులు శాంతి పావురాలను ఆకాశంలో ఎగరవేశారు. ఆయా పాఠశాలల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. వ్యాసరచన, వకృత్వపు పోటీల్లో విజేతలకు బహుమతుల ను ప్రధానం చేశారు. చిన్నారులు నెహ్రూ వేషధారణి ధరించి ఆకట్టుకున్నారు. కొందరు చిన్నారులు పండిత్ నెహ్రూ వేషధారణ (గులాబీ పువ్వు ధరించి) లో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.


చాచా నెహ్రూ ప్రేమకు గుర్తుగా శాంతి పావురం ఎగరవేస్తున్న శ్రీ జ్యోతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు

# అగళి ఎంపీడీవోగా జి.గంగాధర్ బాధ్యతల స్వీకరణ

**అగళి, నవంబర్ 14 :**
అగళి మండలం ఎంపీడీవోగా జి గంగాధర్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీవో కార్యాలయపు సిబ్బంది పూలమాలలు వేసి శాలవారితో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో మాట్లాడుతూ గుడిబండ ఏఓ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పైన అగళి ఎంపీడీవోగా బదిలీ పై వచ్చినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేంద్రప్రసాద్,జూనియర్ సహాయకులు అమృతవల్లి,మండల హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ రాజు,పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్, పని కుమార్,జీవన్, మహేష్,రాజునాయక్, ఆర్డబ్ల్యూఎస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.


బాధ్యతలు చేపడుతున్న ఎంపీడీవో జి గంగాధర్


ఎంపీడీవో జి గంగాధర్‌ను సన్మానిస్తున్న కార్యాలయం సిబ్బంది

# బోధనలో బూతులు...

## ఆ ఉపాధ్యాయుడికి ఆ తెగులెందుకో...

**నల్లమాడ, నవంబర్ 14 :**
ఉపాధ్యాయుడు అనే వ్యక్తి ప్రతి విద్యార్థికీ ఓ మార్గదర్శి.. సహజంగా పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి ఒక్కో ఉపాధ్యాయుడు రోల్‌మోడల్‌గా నిలుస్తారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, బోధనా విధానం, వ్యక్తిగతంగా పలకరింపు, వారు చూపే అభిమానం ఇలాంటివి ఏవో కొన్ని విషయాలు విద్యార్థులను ఆకట్టుకుంటుంటాయి. వారిని అభిమానించే విద్యార్థులకు వారు గురువులే కాదు.. వారిని మార్గదర్శులుగా కూడా భావించడం పరిపాటి. కాగా కొందరు ఉపాధ్యాయుల్లో కూడా కీచకులు ఉన్నట్లు తెలుస్తూ వుంటుంది. నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు తన బోధనలో బూతులు జోడిస్తుంటాడని, పాఠాల బోధనలో డబుల్ మీనింగ్ మాటలే ఎక్కువ మాట్లాడుతుంటాడని కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు. సుమారు 20 నుంచి 30 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతపాఠశాల వద్దకు వెళ్లి అక్కడి ఉపాధ్యాయుడి బోధనాతీరుపై ప్రశ్నించారు. ఆ సమయంలో పాఠాల బోధనలో అసభ్యపదజాలాన్ని వినియోగించే తెగులున్న ఆ ఉపాధ్యాయుడు పాఠశాలలో లేకపోవడంతో అక్కడున్న ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల తల్లిదండ్రుల మాటలు విని వారిని సర్దిచెప్పి పంపారు. విషయం తెలిసిన మండల విద్యాధికారి అక్కడికి చేరుకుని ఉపాధ్యాయుడి వ్యవహారంపై ఆరా తీశారు. ఏ ఒక్కరు కూడా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయకపోవడంతో తామేమీ చేయలేమని ప్రధానోపాధ్యాయుడు, విద్యాధికారులు మిన్నకుండిపోయినట్లు సమాచారం..

*ప్రధానోపాధ్యాయుడు జంషీర్ వివరణ..*

పాఠశాలలో తెలుగు బోధించే ఉపాధ్యాయుడు బోధనాసమయంలో అసభ్య పదజాలంతో బూతు అర్థం వచ్చే విధంగా బోధిస్తుంటారని తనకు కొందరు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని ప్రధానోపాధ్యాయుడు జంషీర్ తెలిపారు. పాఠాలలో వున్న సారాంశాన్ని లోతుగా బోధిస్తుండటం, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా చెప్పకుండా పూర్తిగా విడమర్చి ద్వందార్థాలు వచ్చే విధంగా బోధిస్తున్నట్లు తెలిసిందన్నారు. బోధనా తీరు మార్చుకోవాలని ఆ ఉపాధ్యాయుడికి చెప్పామన్నారు.



రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

*మండల విద్యాధికారి సురేష్ వివరణ..*

పాఠశాల వద్దకు విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చినట్లు తెలియడంతో అక్కడికి వెళ్లినట్లు మండల విద్యాధికారి సురేష్ తెలిపారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడి బోధనలో డబుల్ మీనింగ్ వచ్చే విధంగా అసభ్యంగా వ్యవహరిస్తున్నారని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తెచ్చారన్నారు. లిఖిత పూర్వకంగా ఎవరూ ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేయలేదన్నారు. ఉపాధ్యాయుడు తమకు వద్దని కొందరు తెలిపారన్నారు. ఉపాధ్యాయుడి వ్యవహార శైలిని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం అని ఆయన అన్నారు.

# జెడ్పి సీఈవో శివశంకర్ ఆకస్మిక తనిఖీ

**ముదిగుబ్బ(సానేవారిపల్లి), నవంబర్ 14:**
జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ శుక్రవారం సానేవారిపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన అనంతరం, హౌస్ టాక్స్‌ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ మెరుగుదల, ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు స్పష్టమైన సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రైస్ కార్డుల పంపిణీ వేగంగా పూర్తి చేయడంతో పాటు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమయపాలన పాటించాలని ఉద్యోగులకు ఆయన పలు ప్రభుత్వ సర్వేలు, అంశాలపై ఆదేశాలు ఇచ్చారు. అనంతరం గ్రామంలో 'చెత్త నుండి సంపద' తయారీ కేంద్రాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. అక్కడే గ్రామ ప్రజలతో సమావేశమై నీరు, విద్యుత్తు, రహదారులు వంటి ప్రాథమిక సౌకర్యాలపై ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఈవో సందర్శన సమాచారాన్ని తెలుసుకున్న మలకవేమల క్రాస్ ప్రాంత ప్రజలు, కూటమి నాయకులు మల్లికార్జున, గుత్తా సురేంద్ర నాయుడు, మదాసు గంగాధర, గుప్తా సూరి తదితరులు రోడ్డు సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారి పైన గుంతలు ఏర్పడడంతో అధికారులు మట్టితో వాటిని పెట్టారని తారువైనందున దుమ్ముదులి ఎక్కువై ఇళ్లలోనూ దుకాణాలలోనూ ఉండలేని పరిస్థితి నెలకొందని అన్నారు. వృద్ధులు పిల్లలు అనారోగ్యాల పాలవుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.


జెడ్పి సీఈఓకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం


సచివాలయ సిబ్బందితో గ్రామ వివరాలు అడుగుతున్న జెడ్పి సీఈవో శివశంకర్

# పీవీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**ముదిగుబ్బ, నవంబర్ 14:**
ముదిగుబ్బలోని పీవీఎస్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు విశేషంగా నిర్వహించారు. విద్యార్థుల సందడి, ప్రతిభ ప్రదర్శనలతో పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి వెంకటచలపతి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు ఆశీస్సులు అందించారు.

***"నెహ్రూ ఆశయాలు పిల్లలకు ఆదర్శం కావాలి చైర్మన్ పి.వి. నాయుడు***

పాఠశాల చైర్మన్ పి.వి. నాయుడు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి జన్మదినాన్నే బాలల దినోత్సవంగా జరుపుకునే సంప్రదాయం వెనుక ఉన్న స్ఫూర్తిదాయక కథనాన్ని పివి నాయుడు విద్యార్థులకు వివరించారు. "నెహ్రూ సేవలు స్వతంత్ర భారత నిర్మాణానికి అనన్యమైనవి. విద్యార్థులు ఆయన ఆశయాలను అనుసరిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి" అని అన్నారు.

***"బాల్యం జీవితంలో అమూల్యమైన దశ" ఎంఈఓ వెంకటచలపతి***



విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

మండల విద్యాశాఖాధికారి వెంకటచలపతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "బాల్యం ప్రతి మనిషి జీవితంలో అత్యంత అందమైన దశ. నేటి చిన్నారులే రేపటి సమాజ నిర్మాతలు. అందువల్ల ప్రతి విద్యార్థి గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలి" అని ఆకాంక్షించారు. పీవీఎస్ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభాభివర్ధన కోసం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.

***వర్ణరంజిత సాంస్కృతిక ప్రదర్శనలు ఆటపోటీలలో విద్యార్థుల మెరుపులు***

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, ప్రతిభ ప్రదర్శనలు నిర్వహించారు. నృత్యాలు, పాటలు, ప్రసంగాలు కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథులు ఎంఈఓ వెంకటాచలపతి బహుమతులు పంపిణీ చేశారు. పిల్లలు బహుమతులు అందుకుంటూ ఆనందంతో ఉప్పొంగి పోయారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పివి.నాయుడు, మండల విద్యాశాఖాధికారి వెంకటచలపతి, ప్రిన్సిపాల్ మనీషా, %రాజు% జ్యోతి యాదవ్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


బాలల దినోత్సవంలో పాల్గొన్న పీవీఎస్ విద్యార్థులు

# ఘనంగా మహాలక్ష్మి దేవి 16వ వార్షిక మహోత్సవం

## భక్తులతో కిటకిటలాడిన ఆలయం


ప్రత్యేక అలంకరణలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు

**అగళి, నవంబర్ 14:**
మండల కేంద్రంలోని చాకలి వీధిలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారి పదహారవ వార్షిక మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవం ను పురస్కరించుకొని వేకువజాము నుంచే ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం ఆరు గంటల నుంచే అర్చకులు తిప్పే స్వామి అమ్మవారికి గణపతి పూజ,గంగ పూజ,నవగ్రహ పూజ, కలసస్థాపన,అభిషేకాలు, రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మహా నైవేద్యం సమర్పించి అర్చనలు విశేష పూజలు నిర్వహించారు.ప్రత్యేక అలంకరణలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో భక్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో భారీగా తరలివచ్చి మొక్కులుతీర్చుకున్నారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.


అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు


ఆపదమిత్ర మాస్టర్ ట్రైనర్ పరమేష్ ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

# ఆపదమిత్ర మాస్టర్ ట్రైనర్ పరమేష్ కు ఘన సన్మానం

**రోళ్ల, నవంబర్ 24 :**
ఆపదమిత్ర మాస్టర్ ట్రైనర్ శిక్షణ పొందిన పరమేష్ ను స్థానిక శ్రీ లక్ష్మీ విద్యా నికేతన్ పాఠశాల ఆవరణంలో యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ అందరూ వ్యక్తిగతంగా ఆలోచిస్తూ, వ్యక్తిగతంగా అభివృద్ధి సాధించడం. మంచిదే, కానీ మానవుడు సంఘజీవి కావున ప్రతిఒక్కరూ సామాజిక స్పృహ కలిగి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి. సామాజిక అభివృద్ధికి కృషి చేయాలి. ఇలా సామాజిక సంరక్షణాభివృద్ధికి మేము ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. ఏవైనా విపత్తులు కానీ, ప్రమాదాలు కానీ సంభవించినప్పుడు అనేక విధాలుగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించి, అభివృద్ధి కాస్త తిరోగమనం పట్టి అనేక కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. కావున ఈ ప్రమాదాలను, విపత్తులను ఎదుర్కోవడానికి సమాజాన్ని సంసిద్ధం చేసి, నష్ట తీవ్రతను తగ్గించాలని భారత జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయంతో, ఒరిస్సాలోని భువనేశ్వర్లో ఒడిస్సా రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 21 రోజులపాటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన 52 మంది ఆపద మిత్రులకు "ఆపదమిత్ర మాస్టర్ ట్రైనర్లు"గా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా నుండి రొళ్ళ మండలం, రత్నగిరి గ్రామానికి చెందిన పరమేష్ పాల్గొని విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన విషయం తెల్సిందే.

# బీహార్ ఎన్నికల్లో మైథిలీ ఠాకూర్ రికార్డు

**పాట్నా, నవంబర్ 14:**



బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా మైథిలీ ఠాకూర్ ( 25 ) రికార్డు సృష్టించారు. ఆధ్యాత్మిక, జానపద గీతాలను ఆలపిస్తూ మైథిలీ ఠాకూర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు.బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా నిలిచారు. మైథిలీ ఠాకూర్ అలీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఆమె ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఆమెకు 1.1 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు.


తమలపాకుల అలంకరణలో అమ్మవారు

# శ్రీ కెంచమాంబ దేవికి తమలపాకు పూజ

**అమరాపురం, నవంబర్ 14:**
మండల పరిధిలో తమ్మడేపల్లి పంచాయితీ గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కెంచమాంబా దేవి ఆలయంలో శ్రీ కేంచమాంబా దేవికి కార్తీక మాసం సందర్భంగా తమలపాకు తో అలంకరణ చేసి, కుంకుమార్చన అభిషేకం వివిధ రకాల పూజలు అర్చకులు చిదానంద స్వామి పూజలు నిర్వహించారు. శ్రీ కెంచమాంబా దేవిని పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడును తీర్చుకున్నారు వచ్చిన భక్తాదులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.


భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

## ఘనంగా మండల ,క్లస్టర్ ,యూనిట్ గ్రామ ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల ..



ఎన్ టి ఆర్ ప్రతిమకు పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా పార్టీ అధ్యక్షులు అంజినప్ప. పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు

**రోళ్ల, నవంబర్ 14 :**
తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అన్నారు. మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల ,క్లస్టర్ ,యూనిట్ గ్రామ ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినాయకత్వమని నిర్ణయాధినేతలు కార్యకర్తలేనని కార్యకర్తలకు సంక్షేమం కోసం వాళ్ళ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. పదవులు తీసుకొన్న నాయకులు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అయ్యేవిధంగా పార్టీ కార్యకర్తలు నాయకులను సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు, పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని పదవులు వస్తా ఉంటాయి పోతా ఉంటాయి కార్యకర్త అనేవాళ్ళు శాశ్వతమని అలాంటప్పుడు ప్రతి నాయకులు కార్యకర్తలకు గుర్తించి సమన్వయం చేసుకొని గ్రామాలలో వర్గ పోరు లేకుండా ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు మద్దతుగా ఉండే విధంగా పార్టీ నాయకులు పని చేయాలన్నారు.రాష్ట్రంలో వేరే నియోజకవర్గాలతో పోలిస్తే మడకశిర నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మడకశిర పట్టణంలో ఐదు సంవత్సరాలలో ప్రమాదంగా ఉన్న గుంతలను పూడ్చి అంబేద్కర్ సర్కిల్ దగ్గర కల్వర్టును ఏర్పాటు చేసి నూతనంగా కొత్త రోడ్లను వేయడం జరుగుతా ఉంది, కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులతో కూడిన డిఫెన్స్ పరిశ్రమను మడకశిరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకులు లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ మంజూరు చేసారు. సోలార్ హబ్, రైతుల చిరకాల వాంఛ కరువు ప్రాంతం శాశ్వతంగా ఉన్న సాగినీటి సమస్యను తీర్చాలని దృఢ సంకల్పంతో హంద్రీనీవా కృష్ణ జలాలు తీసుకురావడం జరుగుతోంది, గత ఐదు సంవత్సరాల లో హంద్రీనీవా కాలువలో ఒక తట్టెడు మట్టి కూడా తీయలేకపోయారు వైసీపీ నాయకులు, అదేవిధంగా రాష్ట్రంలో మడకశిర ప్రాంతంలో ఒక్క రైతులు అధికంగా ఉండడంతో మడకశిర ప్రాంతానికి ఒక్క మార్కెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతోంది, జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉన్న మడకశిర ప్రాంతం గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన నాయకులు రెవెన్యూ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న భూ సమస్య పట్ల ప్రజలు అనేక ఇబ్బందులతో ఆర్డీవో కార్యాలయానికి తిరుగలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న శాశ్వత పరిష్కారమైనటువంటి ఆర్డిఓ కార్యాలయాన్ని తీసుకోరాకుండా ఉంటే, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విన్నవించగా రాష్ట్రంలో రెండు ఆర్డీవో కార్యాలయాలు మంజూరు అయితే అందులో మడకశిర కూడా ఒకటి ఉందని ప్రజల పట్ల చిత్తశుద్ధి గా ఉండి ప్రజలకు పనిచేయాలన్నారు. ఒక సంవత్సరం లోపల మడకశిరకు రైల్వే స్టేషన్ పనులు పూర్తి అయి రైళ్లు రాబోతున్నాయి, జీవనోపాధి కోసం బెంగళూరుకు పోతున్న వలస కార్మికులకు ఇక్కడి నుంచే రైళ్లలో రాకపోకలు నిర్వహించవచ్చు, నేషనల్ హైవే పుట్టపర్తి నుంచి హిరియురు వరకు కొడికొండ చెక్ పోస్ట్ నుంచి శిరా వరకు నాలుగు వరుసల నేషనల్ హైవే మంజూరు అయిందన్నారు.గత వైసిపి మాజీ ఎమ్మెల్యే ధన దాహం వల్ల మడకశిర ప్రాంతంలో ఏర్పాటు కానున్న గార్మెంట్స్ యాజమాన్యం ప్రారంభించకుండా అర్ధాంతరంగా నిలిపివేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బెంగళూరుకు వెళ్లి గార్మెంట్స్ యాజమాన్యంతో చర్చించి తిరిగి మడకశిరకు రప్పించి స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి వారికి సేవ చేసుకుని దర్శన భాగ్యం కల్పిస్తే గతంలో వైసిపి నాయకులు టీటీడీ లెటర్లను అమ్ముకోవడం వైసీపీ పార్టీకి ఆదాయ వనరుగా తిరుమలను చేసుకున్నారు గర్భగుడిలో దేవుడు ముందు ప్రమాణం చేసినటువంటి వీరు తిరుపతి ప్రసాదం కల్తీ చేయడం , ఆవు మేత సరిగా తినలేకపోయినందున నెయ్యి కల్తీ అయిందని జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం ఏది చెప్పిన ప్రజలు నమ్ముతారని జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేయించడం వంటివి ఎక్కడికక్కడ నాయకులు తిప్పి కొట్టాలన్నారు ,అభివృద్ధి కార్యక్రమాలు వాటితో పాటు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కూటమి ప్రభుత్వంలో కొనసాగుతుంటే పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఆయా గ్రామాలలో ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ వైపు నిలిచే విధంగా గ్రామాలలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజనప్ప,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర ఒక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు సింగల్ విండో అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఎం ఎస్ రాజుకు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




సమావేశం లో మాట్లాడుతున్నా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా పార్టీ అధ్యక్షులు అంజినప్ప

# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దళారులు

## చోద్యం చూస్తున్న అధికారులు..

**తనకల్లు, నవంబర్ 14:**
తనకల్లు మండల పరిధిలోని రైతాంగం మొక్కజొన్న పంట వేసి గిట్టుబాటు ధర లేక దళారులకు 1600 నుంచి 1700 వరకు దళారుల చేతుల్లో మోసపోతున్నారని దళారుల కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం క్వింటాకీ 2500 గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే వాటిని కొనుగోలుచేయలన్నారు. అదేవిధంగా అతివృష్టి అనావృష్టి కారణంగా దెబ్బతిన్న పంటలకి నష్టపరిహారం అందించి మొక్కజొన్న పండించిన రైతులకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి ప్రభుత్వమే కొనుగోలు చేసి రబి సీజన్లలో వేరుశనగ విత్తన కాయలు 90 శాతం సబ్సిడీకి ఇవ్వాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని యూరియా కొరతను నివారించి ప్రతి ఒక్క రైతుకు అందుబాటులో యూరియా ఉండేటట్టు ప్రభుత్వం చూడాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తు తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వివి రమణ జిల్లా కమిటీ సభ్యులు ఎం శివన్న రైతు సంఘం మండల అధ్యక్షులు పి నాగేంద్ర నాయుడు సిఐటియు మండల కన్వీనర్ వేమన్న వై చిన్న వెంకటరమణ రామచంద్ర రమణ శ్రీనివాసులు ఆంజనేయులు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న నాయకులు


నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

# కోటిసంతకాల సేకరణలో నిమగ్నమైన వైకాపా నాయకులు

**తనకల్లు, నవంబర్ 14:**
సమన్వయకర్త మక్బూల్ బాషా ఆదేశాల మేరకు తనకల్లు మండల పరిధిలోని ఉస్తినిపల్లి నందు కోటి సంతకాల కార్యక్రమం మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ దుర్మార్గమని ఆయన తెలిపారు. ప్రైవేటీకరణకు ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రజల నుండి ప్రజా స్పందన భారీగా ఉందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించి ప్రైవేటీకరణ నిలిపివేయాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమం లో కొట్టుకుపోతారని గ్రహించాలి విద్యను వ్యాపారం చేయడం మానుకోవాలన్నారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సంకల్పంతో మహా ఉద్యమానికి అడుగులు వేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఆయన బాటలో నడవడం పేదల గురించి ఆలోచించడం గొప్ప విషయంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు


కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

# మండల పార్టీ అధ్యక్షులు ఈరన్నకు సన్మానం

**రోళ్ల, నవంబర్ 14 :**
తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులుగా జి కె ఈరన్న ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో మండల టిడిపి నాయకులు ఆయన ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, యువ నాయకులు ఆనంద్, ఎస్ సి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, మాజీ ఎంపీపీ క్రిష్ణప్ప,ఐటీడీపి అధ్యక్షులు నాగేంద్ర,డీలర్ మంజునాథ్,నాయకులు బాలకృష్ణ, మోహన్, సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లు యంజారప్ప, మూర్తి, క్రిష్ణ, రాజన్న, చంద్ర, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు



మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న ను సన్మానిస్తున్న నాయకులు.

## వైభవంగా శ్రీమాతా మహాలక్ష్మి, శ్రీ భూతప్ప స్వామి

# కార్తీక మాసం కుంభాభిషేకం, దీపోత్సవం

**అమరాపురం, నవంబర్ 14:**
మండల పరిధిలో బసవనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మాతా మహాలక్ష్మి మరియు శ్రీ భూతప్ప స్వామి దేవాలయము నందు శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా శ్రీ మాతా మహాలక్ష్మి వారికి కుంబాభిషేకం వైభవంగా ప్రధాన అర్చకులు నిర్వహించారు. మహిళలు కలశాలతో ఊరేగింపుగా శ్రీ మాతా మహాలక్ష్మి దేవాలయాన్ని చేరుకొని అమ్మవారికి కుంబాభిషేకం, పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ అధ్యక్షులు పి. పరమేశ్వరప్ప, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి శ్రీనివాసులు ,ట్రెజరర్ దేవరాజు, దేవస్థానం యజమానురు రంగధామప్ప, చామరాజు ఎం. చిక్క రంగప్ప వి. రంగస్వామి వీరి ఆధ్వర్యంలో భక్తులకు అర్చకులు మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ మాతా మహాలక్ష్మి కుంభాభిషేకానికి భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంకాలం ఆరు గంటలకు శ్రీ మాతా మహాలక్ష్మి అమ్మవారికి మహిళలు పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో లక్ష దీపాలను వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు.


మహాలక్ష్మికి పూజలు చేస్తున్న భక్తులు


శ్రీ మాత మహాలక్ష్మి దేవికి పూలతో అలంకరణ


శ్రీ మాతా మహాలక్ష్మి దేవికి కుంభాభిషేకం పూజలు చేస్తున్న అర్చకులు




కళశాలతో ఊరేగింపుగా శ్రీ మాతా మహాలక్ష్మి దేవి ఆలయానికి చేరుకున్న మహిళలు. లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు. అన్నదానం చేస్తున్న దృశ్యం

# వైభవంగా శ్రీ శనీశ్వర స్వామికి నవగ్రహ శాంతి పూజలు

**అమరాపురం, నవంబర్ 14:**
మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా భక్తాదులు శ్రీ శనీశ్వర స్వామికి నవగ్రహ శాంతి పూజ, అభిషేకం ,తైలాభిషేకం, కుంకుమార్చన వివిధ రకాల పూజలు వైభవంగా నిర్వహించారు., భక్తులు తెచ్చిన వివిధ పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ అర్చకులు భోజరాజు స్వామి చేశారు. బసవనపల్లి గ్రామానికి చెందిన వీరేంద్ర, గిరీష్, మంజుల,లోకేష్, పవిత్ర,రాహుల్, రవి, హొటల్ రంగన్న, యు. చంద్రప్ప, చంద్రమ్మ, కే తదితర భక్తాదులు పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా మంగళహారతి ,తీర్థ ప్రసాదాలను అందజేశారు. పూజా కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు.


శ్రీ శనీశ్వర స్వామికి కి పూలతో అలంకరణ.


పూజల్లో పాల్గొన్న భక్తులు

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**రోళ్ల, నవంబర్ 14 :**
మడకశిర మండలం టి.పి. పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం బాలలు దినోత్సవం సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే భూతన్న మాట్లాడుతూ చుక్కని లేని నావ లాంటి స్వతంత్ర భారత వనిని గాడిలో పెట్టడానికి, మార్గదర్శనం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు నెహ్రూ అని, దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిగా పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధికి పరుగులు పెట్టిస్తూ, భారత సమాజంలో సోషలిజానికి ఆద్యుడిగా పేద, ధనిక అంతరాలను తొలగించి పేదల పక్షపాతిగా, అలీన ఉద్యమం ద్వారా ప్రపంచ దేశాలను ఏకం చేసి ప్రపంచ శాంతి దూతగా ప్రజలచే నిరాజనాల అందుకున్న నవభారత నిర్మాత మన జవహర్లాల్ నెహ్రూ అని పేర్కొన్నారు. నేటి బాలురే రేపటి పౌరులు కనుక నేడు ప్రభుత్వం ద్వారా విద్యను ఆర్జించి తమ జ్ఞానాన్ని సంఘానికి వినియోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ సిపి రవీంద్ర, గవ్వల రామకృష్ణ, కరణం రఘునాథరావు, పరమేశ్వర్, చైతన్య,ముబీనా %ు% విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న


నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు

# నేటి బాలల చేతుల్లోనే భారత దేశ భవిష్యత్తు

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె. హరి ప్రసాద్..

**రోళ్ల, నవంబర్ 14 :**
లేపాక్షి మండలం చోళసముద్రం ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే హరిప్రసాద్,రవిశంకర్ సంయుక్తంగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి స్వర్గీయ పండిత జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగాఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సంయుక్తంగా కలిసిమెలిసి బాలల దినోత్సవాన్ని ఘనంగా దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని హరిప్రసాద్ రవిశంకర్ తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పండిత జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్రను ఆయన సాధించిన అంశాలను ఉపాధ్యాయులు చక్కగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇంకనూ భారతదేశానికి ప్రాజెక్టులు అనేవి ఆనకట్టలు దేవాలయాలు వంటివి అని నెహ్రూ కీర్తించిన విధానాన్ని గుర్తు చేశారు అతను చేపట్టిన అలినోద్యమ విధానాలను పంచవర్ష ప్రణాళికలను ప్రశంసించారు బాలల పట్ల నెహ్రూకి ఉన్న ఆప్యాయతను అనురాగాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ పాడిన దేశోద్ధారక నెహ్రూ నాయక అనే గీతం అందరిని ఆకర్షించింది ఈ సందర్భంగా పిల్లల ఆటలు పాటలు రవిశంకర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో బహు చక్కగా నిర్వహించబడినవి ఇంకను ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల చిన్నారులు కళాత్మక రంగంగా పాఠశాలను రంజింపజేశారు అనేక కార్యక్రమాలు ప్రత్యేకంగా అందరిని ఆకర్షించి పిల్లల యొక్క నైపుణ్యాలను బహిర్గతం చేశారు ఈ సందర్భంలో ఉపాధ్యాయులు చిన్నపిల్లల లాగా తాము కూడా మమేకమై సరికొత్త వాతావరణం సృష్టించారు . భారతదేశ భవిష్యత్తు నేటి బాలలపైనే ఆధారపడి ఉందని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు రవి శంకర్ హరిప్రసాద్ తెలిపారు.


నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు కె హరిప్రసాద్



బాలల దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు. విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా శ్రీ చోళ మంబా దేవికి లక్ష దీపోత్సవం

**అమలాపురం, నవంబర్ 14:**
అమరాపురంలో వెలసిన గ్రామ దేవత శ్రీ చోళ మంబా దేవి ఆలయం నందు శుక్రవారం కార్తీకమాసం సందర్భంగా శ్రీ చోళ మాంబా దేవి కి అభిషేకం, కుంకుమార్చన, వివిధ రకాల పూజలు అర్చకులు శ్రీనివాసులు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. లక్ష దీపోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి పాల్గొన్నారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష దీపోత్సవాలను వెలిగించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి దీపాలు వెలిగించారు.


శ్రీ చోళమాంబ దేవికి పూలతో అలంకరణ



శ్రీ చోళమాంబా దేవికి దీపాలను వెలిగిస్తున్న మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి అందంగా దీపాలను వెలిగించిన మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి కుటుంబీకులు

# ఘనంగా బాలల దినోత్సవం

**రోళ్ల, నవంబర్ 14 :**
మండలంలోని స్థానిక మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాల,శ్రీ లక్ష్మీ విద్యా నికేతన్ పాఠశాల శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రభుత్వ ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులతొ కలిసి ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. తోలుత భారతదేశం తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా పాఠశాలలో ఆటలు పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్ర,వారి ఆశయాలను విద్యార్థులు అలవర్చుకొని మంచి లక్షణాలు,కలిగి నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదిగి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు అనంతరం విద్యార్థుల యొక్కహక్కులు బాధ్యతలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..



లక్ష్మి విద్యానికేతన్ పాఠశాలలో నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దృశ్యం




నెహ్రు చిత్రపటానికి పూలమాల వేస్తున్నా ఎం ఇ ఓ శ్రీధర్. నెహ్రూ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్నా ఎం ఇ ఓ శ్రీధర్


పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న అధికారులు

# కోటి దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక బందోబస్తు

**శ్రీశైలం, నవంబర్ 14 :**
శ్రీశైల దేవస్థానం వారు శ్రీశైలంలో మొట్టమొదటిసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్తీకమాసం కోటిదీపోత్సవందృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ శరన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో %ాణూా% ఆత్మకూర్ రామాంజనేయ నాయక్ శ్రీశైలం వన్ టౌన్ సిఐ ప్రసాదరావు బందోబస్తు సిబ్బందికి సూచనలు ఇచ్చారు భక్తులు పోలీసులకు సహకరిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కోటి దీపోత్సవాన్ని నిర్వహించుకొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని సిఐ ప్రసాదరావు తెలిపాడు

# శుభకార్యంలో పాల్గొన్న నేతలు

**ఆదోని నవంబర్ 14 :**
ఆదోని ప్రాంతంలో ఉన్న చాయి గ్రామంలో ప్రజాత్మ గౌరవ వేదిక అధ్యక్షులు భీమిరెడ్డి జయలక్ష్మి దంపతుల కూతురు భ్రమరాంబిక నామకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆదోని లలిత కళ సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి.నల్లారెడ్డి రామలింగారెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. వారి బంధుమిత్రులు మనోహర్. సోము రామన్న. మల్లికార్జున. నాగేష్. నాగరాజు. సోమలింగ. లక్ష్మీకాంత్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.


చిన్నారిని ఆశీర్వదిస్తున్న నాయకులు


కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చక స్వాములు2 దీపాలు వెలిగిస్తున్న భక్తులు3కార్తీక దీపాల వెలుగులో ప్రధాన పురవీధి


# శ్రీశైలంలో వైభవంగా కోటి దీపోత్సవం

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**శ్రీశైలం, నవంబర్ 14 :**
కార్తీక మాసోత్సవాల సందర్భంగా 4వ శుక్రవారం శ్రీశైల దేవస్థానం కోటిదీపోత్సవా కార్యక్రమాన్ని ఆలయ ముందుభాగంలో గల గంగాధర మండపం వద్ద నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డా. దీవి హయగ్రీవాచార్యుల వారిచే కోటిదీపోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ప్రఖ్యాత నాట్యకళాకారిణి కుమారి లిక్షితాశ్రీ మరియు వారి బృందంచే సంప్రదాయ నృత్య ప్రదర్శన అలరించింది. కోటిదీపోత్సవ ప్రత్యేక వేదికపై గం.6.30ల నుంచి శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషపూజలు, కోటిదీపోత్సవాన్ని అర్చక స్వాములు వైభవంగా నిర్వహించారు అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు దశహారతులుగా ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి సమర్పించి దశవిధ హారతులు ఇచ్చారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాకవి, బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మ 'శ్రీశైలక్షేత్రం – కోటిదీపోత్సవం' అనే అంశంపై దివ్య ప్రవచన చేశారు. కార్యక్రమం మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనంతో కోటిదీపోత్సవ కార్యక్రమం ముగిసింది.




వైదిక సంప్రదాయంలో దీపానికి ఎంతో ప్రాధాన్యం కల్పించబడింది. దీపజ్యోతిని యజ్ఞాగ్నికి సంకేతంగా చెబుతారు.ముఖ్యంగా జ్ఞానం, వెలుగు, ఉత్సాహం, ఆనందం, శాంతి మొదలైనవాటికి దీపాన్ని ప్రతీకగా భావిస్తారు. దీపారాధన వలన ఈ దివ్యగుణాలను పొందవచ్చునని కూడా చెప్పబడుతోంది. పరమేశ్వరునికి దీపజ్యోతిని సమర్పించడం వలన సకలశుభాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి ఈ విశేష కార్యక్రమంలో ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు


కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చక స్వాములు2 దీపాలు వెలిగిస్తున్న భక్తులు3కార్తీక దీపాల వెలుగులో ప్రధాన పురవీధి

# వేడుకల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల

**రోళ్ల, నవంబర్ 14 :**
మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్ రెడ్డిహళ్లి గొల్లహట్టి గ్రామంలో తన బంధువులు ఏర్పాటు చేసిన నామకరణ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. అనంతరం తుమకూరు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జి జె రాజన్న తోటలో నిర్మిస్తున్న ఇళ్లు, షేడ్ ను పరిశీలించి ఆయన తో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముచ్చటించారు. అదేవిదంగా రోళ్ళ మండలకేంద్రం లో బేకరి మంజునాథ్ నిర్మించిన ఇళ్ల లో గృహప్రవేశానికి హాజరై గుడిబండ మండలం జమ్మలబండ తెలుగుదేశం పార్టీ నాయకుడు మడకశిర నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామంజప్ప కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్,మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,మండల కన్వీనర్లు జి కె ఈరన్న, తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, నాయకులు బాలకృష్ణ, నాగేంద్ర, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.


తుమకూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి జె రాజన్నను కలిసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.బేకరీ మంజునాథ్ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న గుండుమలకు సన్మానించి పండ్లను అందిస్తున్న మంజునాథ్



# షారూఖ్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు

'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్.

ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

# నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూట్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.

# సంక్రాంతి రిలీజ్‌కోటాలో అఖండ - 2

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది

జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య, చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.






# అలనాటి నటి కామినీ కౌశల్ మృతి

హిందీ చిత్రసీమలో దాదాపు ఏడు దశాబ్దాల పాటు నటిగా తనదైన ముద్ర వేసిన కామినీ కౌశల్ (98) కన్నుమూశారు. 1946 నుండి 1963 వరకూ కథానాయికగా రాణించిన ఆమె ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా కొనసాగారు. చివరగా కామినీ కౌశల్... షాహీద్ కపూర్ 'కబీర్ సింగ్' లో నటించారు. తెలుగు 'అర్జున్ రెడ్డి'లో కాంచన పోషించిన హీరో నానమ్మ పాత్రను హిందీలో ఆమె చేశారు. ఆ తర్వాత అమీర్ ఖాన్ 'లాల్ సింగ్ చద్దా' లో గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. దీనికి ముందు ఆమె 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్'లోనూ నటించారు.

1927 ఫిబ్రవరి 24న కామినీ కౌశల్ లాహోర్ ఓ ఉన్నత విద్యావంతుల కుటుంబంలో జన్మించింది. ఆమె అసలు పేరు ఉమ. తొలిసారి ఆమె 1946లో 'నీచ నగర్' సినిమాలో నటించింది. చేతన్ ఆనంద్ తెరకెక్కించిన ఆ సినిమాలో ఆయన భార్య ఉమ కూడా నటించారు. అందువల్ల తన పేరును కామినీగా మార్చుకోవాల్సి వచ్చిందని ఆమె అప్పట్లో తెలిపారు. 'దో భాయ్ , షాహీద్ , నదియా కే పార్, జిద్దీ , షబ్నం, పారాస్, నమూనా, అర్జూ, జంజర్, ఆబ్రూ, బడే సర్కార్, జైలర్, నైట్ క్లబ్, గోదాన్' తదితర చిత్రాలు నటిగా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. హీరోయిన్ పాత్రలకు స్వస్తి పలికి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మారిన తర్వాత కామినీ కౌశల్ 'దో రాస్తే', అన్వోనీ, ప్రేమ్ నగర్, మహా చోర్' వంటి చిత్రాలలో నటించారు. కెరీర్ ప్రారంభం నుండి కామినీ కౌశల్ అనేక అవార్డులను అందుకున్నారు. సంచలన పాత్రలను పోషించడం కంటే నటిగా తనకు మంచి గుర్తింపు వచ్చే పాత్రలకే ఆమె ప్రాధాన్యం ఇచ్చారు. ఆమె మృతికి పలువురు బాలీవుడ్ ప్రముఖులు సంతాపం తెలిపారు.

# రివాల్వర్ రీటా గా వస్తోన్న కీర్తి సురేష్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.